ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

Telephone: 4343

ఉదయం 122277



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

టెక్స్‌మో మోటార్లు & పంపులు

Phone 3347
ఒక సంవత్సరం గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్,
హె. ఆ. కోయంబత్తూరు.
Grams Texmotor
పార్కు రోడ్,
విజయవాడ-1

సంపుటి 7 :: సంచిక 228 | విజయవాడ, ఫిబ్రవరి 19, 1967 ఆదివారం | 10 పేజీలు :: 15 పైసలు

రాష్ట్రంలో రెండవ ఘట్టం పోలింగ్ ప్రశాంతంగా సమాప్తి

మచిలీపట్నం, నిడుమోలు, అవనిగడ్డ, రాజమండ్రి, విశాఖపట్నం నియోజకవర్గాలలో ఓటర్లుసమధికోత్సాహంతోపాల్గొన్నట్టు వార్తలు

నరసరావుపేటలో ముఖ్యమంత్రికి హెచ్చుగా పోల్ అయినట్టు అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 18—

ఆంధ్రప్రదేశ్‌లో నేడు 61 అసెంబ్లీ నియోజకవర్గాలలోను పదకొండు లోకసభా నియోజకవర్గాలలోను పోలింగ్ జరిగింది.

నేడు జరిగిన పోటీలలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, మరి అయిదుగురు మంత్రులు, శ్రీ తెన్నేటి విశ్వనాథం. శ్రీ పట్టాభిరామారావు. తదితర ప్రముఖులు వున్నారు.

కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాలలోను, ముఖ్యమంత్రి పోటీచేస్తున్న నరసరావుపేట నియోజకవర్గంలోను పోలింగ్ ప్రశాంతంగాజరిగినట్టు వార్తలుఅందినవి

నేడు నాలుగు లోకసభ నియోజకవర్గాలలో మాత్రంపోలింగ్ పాక్షికంగా జరిగింది.

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పోటీ చేసిన ఇబ్రహీం పట్నంలో నేటి ఉదయం పోలింగ్ చాలా చురుకుగా జరిగినట్టు తెలుస్తున్నది.

పెక్కు పోలింగ్ కేంద్రాలలో ప్రజలు బారులుతీర్చి క్యూలలో నిలబడినట్టు తెలియవచ్చింది.

పోలింగ్ ప్రారంభమైంది.

ఎట్టి సంఘటనలు లేకుండా మొత్తం 85 కేంద్రాలలోను పోలింగ్ ప్రశాంతంగా సాగుతున్నది.

ఈ అసెంబ్లీ నియోజకవరంలో 77,432 ఓటర్లు వున్నవి. సుమారు 55 వేల వరకు పోల్ కాగలవని అంచనావేస్తున్నారు.

రాజమండి

రాజమండ్రి ఫిబ్రవరి 18 — రాజమండ్రి అసెంబ్లీ స్థానానికి నేటి ఉదయం

అవనిగడ్డలో అధికశాతం పోలింగ్

విజయవాడ, ఫిబ్రవరి 18 — కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో పోలింగ్ ఉదయం మందకొడిగా ప్రారంభమయినా, ప్రొద్దు ఎక్కుతున్న కొలది చురుకుగా సాగి ఎండ తీక్షణత పెరుగుతున్న మధ్యాహ్న సమయానికి పోలింగ్ ఉధృతస్థాయి నందుకొన్నది.

ఇక్కడ మధ్యాహ్నానికే పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల క్యూలు చాలా పొడవుకు పెరిగిపోయాయి. ఓటింగ్ చురుకుగా కొనసాగుతున్నది. అయినా ప్రశాంతంగా వుండడం గమనార్హమని భావిస్తున్నారు.

అవనిగడ్డ నియోజకవర్గంలో సుమారు 76 వేల మంది ఓటర్లు వున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. పై. శివరామప్రసాదితో నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అయితే, పోటీ ప్రధానంగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శివరామప్రసాద్, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సనకా బుచ్చికోటయ్యమధ్యనే జరుగుతున్నట్టు భావిస్తున్నారు.

చల్లపల్లి, నాగాయలంక, అవనిగడ్డ పిర్కాలలో కాంగ్రెసుకు, కోడూరుపిర్కాలో అతివాద కమ్యూనిస్టు పార్టీకి మెజారిటీ రావచ్చునని భావిస్తున్నారు

పెదప్రోలు, మోపిదేవి, నాగాయలంక, చల్లపల్లిలో 60 శాతం వరకు, కోడూరు పాంతంలో 95 శాతం; అవనిగడ్డ, నాగాయలంకలలో 85 శాతం వరకు ఓట్లు పోల్ అయినవి అనుకొంటున్నారు.

నియోజకవర్గం మొత్తంపై నూటికి 70 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనగల సూచనలు కనిపిస్తున్నాయి

దీనిని బట్టి మంత్రి శ్రీ ఎస్ ఆర్. పైశివరామ ప్రసాద్ తిరిగి అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయాన్ని సాధించగలరని సర్వత్రా లోకులు చెబుతున్నారు.

నిడుమోలు

నిడుమోలు రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ ప్రధానంగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కనుమూరి సోమేశ్వరరావు. మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కారుమూరి బాల సుందరరావు మధ్య జరుగుతున్నట్టు కనుపిస్తున్నది. ఇక్కడ అతివాద కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ గుంటూరు బాప

(మిగతా 4వ పేజీలో)

నరసరావుపేటలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దంపతులు వోటు చేస్తున్న దృశ్యం

దేశంలో మరి 763 అసెంబ్లీ స్థానాలలో నేడే పోలింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

రేపు మొత్తం దేశంలోని 763 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగనున్నది

హరియానా, పంజాబు, పశ్చిమ బెంగాల్‌లలోను, కేంద్ర ప్రాంతాలైన చండీఘర్ ఢిల్లీలలోను రేపు పోలింగ్ ప్రారంభమై రేపు సాయంత్రానికే పూర్తికాగలదు

మైసూరులో రేపు రెండవ ఘట్టం పోలింగ్ జరుగుతుంది. రేపటితో అక్కడ పోలింగ్ సమాప్తం కాగలదు

బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రం 20, 21 తేదీలలో కూడా పోలింగ్ వుంటుంది.

రేపు 191 లోకసభ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగనున్నవాటిలో సగం స్థానాలలో పాక్షికంగానే పోలింగ్ జరుగనుంది.

రేపటితో మొత్తం 3563 అసెంబ్లీ నియోజకవర్గాలలోను 2293 నియోజకవర్గాలలో ఓటింగ్ పూర్తికాగలదు.

నరసరావుపేటలో 70 శాతం ఓట్లు పోలింగ్

నరసరావుపేట, ఫిబ్రవరి 18—ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీచేస్తున్న నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మొత్తంమీద 79 శాతం వరకు ఓట్లు పోలయ్యాయి. కొన్ని ప్రాంతాలలో 90 శాతం వరకు కూడా ఓట్లు పడ్డాయి.

ఇక్కడ ఎన్నికల సరళం చూడడానికి అనేక ప్రాంతాలనుంచి జనం విపరీతంగా వచ్చారు.



ఓటు వేయడానికి పక్షవాతంతో వున్న శ్రీని మోసుకొని వస్తున్న దృశ్యం

హైద్రాబాదులో విద్యార్థులపై పోలీసులచే లాఠీప్రయోగం

హోటళ్ల ముందు ప్రదర్శనల సందర్భంలో 30 మందికి గాయాలు: 50 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18—

హోటళ్ళలో ధరల హెచ్చింపుకు నిరసనగా, విద్యార్థులు నేడు పెద్ద హోటళ్ళ ముందు పికెటింగ్ చేయడం పోలీసులు రెండుమారులు లాఠీచార్జీ చేయడంవల్ల ఈ ఉద్యమం కొత్తలూపం ధరించింది.

పోలీసులు 50మంది విద్యార్థులను కస్టడీలోనికి తీసుకొన్నారు.

రెండు చోట్ల పోలీసులు లాఠీచార్జి చేసినట్టు పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. జేస్తూ, పొరుగు సహకారాన్ని అభ్యర్థిస్తూ, విద్యార్థులు కరపత్రాలు పంచారు.

హోటల్ యజమానులు సివిల్ సప్లయిస్ కమిషనర్‌ను కలుసుకొని, తాము ధరలు పెంచవలసి వచ్చిన అవశ్యకతను వివరించారు. అయితే విద్యార్థి ప్రతినిధులు లేని కారణంగా చర్చలు అసంపూర్తిగా ముగిశాయి.

యువజన నాయకులు కూడా తమ మద్దతు వ్యక్తపరచడంతో విద్యార్థుల ఆందోళన ఉన్నత స్థాయికి చేరింది.

యువజన కాంగ్రెసు నాయకుని విజ్ఞప్తి

ప్రదేశ్ యువజన కాంగ్రెసు సభ్యుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు విద్యార్థుల ఉద్యమాన్ని బలపరచవలసిందిగా యువజన కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

హోటళ్ళలోనే గాక, అన్ని దుకాణాలలోను ధరలను తగ్గించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కొనసాగించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ భాస్కరరావు ఒక ప్రకటనలో శ్రీ పెర్రూ దివంగతులైన తర్వాత కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు ధరలు పెరుగు

దలను నిరోధించడంలో విఫలమైనందుకు విచారం వ్యక్తం చేశారు.

నగరంలో విద్యార్థులపై పోలీసుల అత్యాచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు.

ధరల తగ్గింపుకు రాష్ట్రమంతటా హోటళ్ళముందు పికెటింగు చేయాలని ఆయన యువజనులకు విజ్ఞప్తి చేశారు.

డోర్నకల్ నియోజకవర్గంలో పోలింగ్

మూడు గ్రామాలలో నూటికి నూరు ఓట్లు పడినట్టు వార్త

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — ఖమ్మం జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో జరిగిన పోలింగ్‌లో నూటికి నూరు మంది ఓటర్లు ఓట్లు వేశారు. మరొక రెండు గ్రామాలలో నూటికి 99 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

ఈ నియోజకవర్గంలో సగటున 84 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

బుధవారంనాడు పోలింగ్ జరిగిన డోర్నకల్ నియోజక వర్గంలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి త్రికోణం పోటీ వున్నది.

నూటికినూరుఓట్లు పోల్ అయిన గ్రామాల పేర్లు: చెల్లంచెర్ల (951 ఓట్లు), ఇనేపూర్ (859 ఓట్లు), పురుషోత్తమాయ గూడెం (455 ఓట్లు).

డోర్నకల్ సర్పంచ్‌ని తొలగించాలని ప్రభుత్వం ఉత్తర్వు

వరంగల్లుజిల్లా మహబూబాబాద్ తాలూకాలోని డోర్నకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ జి. సత్యనారాయణను ఉద్యోగం నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

అవక తవకలు చేశాడని శ్రీ సత్యనారాయణపై ఆరోపణలు వున్నవి.

ఇటువంటి అవక తవకలు చేసినందుకుగాను వరంగల్లు జిల్లా జనగామ తాలూకాలోని ఎర్రగొల్ల మహాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ సి. సోమిరెడ్డిని కూడా తొలగించారు.

తాండూరు పట్టణంలో ఎన్నికల కొట్లాటలు: పదిమందికి గాయాలు

నల్గురికి కత్తిపోట్లు, ఆరుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18—

తాండూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వందేమాతరం రామచంద్రరావు అనుయాయుల మధ్య తాండూరులో జరిగిన పెక్కు ఘర్షణలలో నేటి ఉదయం సుమారు పదిమంది గాయపడినారని తెలుస్తున్నది.

పోలింగ్ సందర్భంలో ఈ నియోజకవర్గంలో నేడు జరిగిన పోట్లాటలలో కూడా తిపోట్లు నలుగురి తగిలాయి. కాంగ్రెస్ సానసభ్యుడు శ్రీ బాగారెడ్డిపైన శ్రీ వందేమాతరం రామచంద్రరావు కార్యకర్తలలో ఒకరి భార్యపైన దౌర్జన్యం జరిగినట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంలో పోలీసులు అర్థరాత్రి నిర్బంధించారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పల్రిశన్ జిల్లా కలెక్టర్ శ్రీ వాసుదేవరావు ఉదయం 9-30 నుంచి 11-30 వరకు ఈ సంఘర్షణలు జరిగినప్పుడు అ తర్వాత కూడా తాండూరులోనే ఉన్నారు.

ఇవి ఇలా వుండగా తన ప్రత్యర్థివర్గం వారే తమ కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తున్నారని పోటీలో వున్న అభ్యర్థులు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

తాండూరు విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడుతూ గత పదిహేను రోజులలో ఇండిపెండెంట్ అభ్యర్థితమ సభలలో గుండా

(మిగతా 3వ పేజీలో)

లోకంతీరు

"స్వామీ! నేనే గెలవాలన్న దురాశ నా కెప్పుడూ లేదు నా ప్రత్యర్థి ఓడిపోయేట్టువెయ్యి. చాలు"

విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గపు ఓటరు మహాశయులకు

విజ్ఞప్తి

మన నియోజకవర్గములో 77 వేల ఓటరులు ఉన్నారు. అందరిని స్వయముగా కలిసికొని "కాంగ్రెసును ఎందుకు గెలిపించాలి?" అనే ఆరు రకముల కరపత్రాలు అందరికి ఇవ్వవచేసి వారి సహాయము అర్థించాలని రోజూ 12 గంటలు పైగా యింటింటికీ తిరిగినాను. అయినప్పటికి అక్కడక్కడ కొందరిని కలిసికొనుటకు వైము లేకపోయినది అట్టివారికి ముందుముగా విజ్ఞప్తిచేయుచున్నాను స్వయముగా వచ్చి కలిసినట్లుగానే భావించి తమ పవిత్రమైన ఓటు ఇచ్చి "కాడి-జోడెద్దుల" గుర్తుమీదనేవేసి కాంగ్రెసును అఖండ విజయము చేకూర్చిగలందులకు ప్రార్థించుచున్నాను.

పోలింగు తేదీ 21—2—67

జై హింద్

మీ సహచరుడు

విజయవాడ 18—2—67

డా॥ T. V. S చలపతిరావు,

కాంగ్రెస్ అభ్యర్థి



గుంటూరు పార్లమెంటు ఓటరు మహాశయులకు



వర్తక సంస్థల, స్వర్ణకారుల, యస్ జి వోల సమస్యలకై పోటీజేయుచున్న చుండూరు వెంకట సత్యనారాయణగారికి, గుంటూరు-1, గుంటూరు-2, సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, తెనాలి నియోజక వర్గములలోని ఓటర్లు అందరు తమ పవిత్రమైనఓట్లను సైకిల్ గుర్తుకే చేసి వారి అఖండ విజయమునకు తోడ్పడి ప్రార్థన

ఇట్లు

చుండూరు సుబ్బారావు

సన్ ఆఫ్

వెంకటరత్నం, తెనాలి.

పోలింగు తేదీ:

21-2-67.

1967 ఫిబ్రవరి 19 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి
దశమి : తె॥ 6-7 మ్యూజిక్ : తె॥ 4-58
వర్జ్యం : ఉ॥ 9-47 నుంచి 11-27 వరకు

* * *

1967 ఫిబ్రవరి 20 సోమవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : తె॥ 5-58 ఆదర్శ్ : తె॥ 5-24
వర్జ్యం : మ॥ 1-39 నుంచి 3-7 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శ్రీ శంకరాచార్య ప్రకటనలు

ఎన్నికలకు, గోవధ నిషేధం ఆందోళనకు సంబంధం లేదంటూనే, ఒకవంక దేశ వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతుండగా, పూరీ పీఠాధిపతి శ్రీ శంకరాచార్య ఈ సమస్యపై బొంబాయిలో ప్రకటనలు చేశారు.

గోవధ మంచి చెడ్డలను ప్రస్తావించడంలో అనౌచిత్యం లేకపోవచ్చు. కాని, ఆయన ఢిల్లీలో నవంబరు 7 వ తేదీన జరిగిన దౌర్జన్య సంఘటనల ప్రస్తావన తీసుకువచ్చారు. వాటికి శ్రీ పాటిల్, శ్రీ అతుల్యఘోష్‌లు కారకులుగా ఆరోపించారు. మృతుల సంఖ్య ఎనిమిది కాదని, నలభై అని లెక్కవేశారు. మొత్తంపై కాంగ్రెసు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. పూర్వంకంటె పెద్ద స్థాయిలో ఆందోళనకూ, త్యాగాలకు సిద్ధంకావాలని తమ అనుయాయులను హెచ్చరించారు. తాము అవసరమైతే తిరిగి నిరాహారదీక్షకు ఉపక్రమించగలమనికూడా హెచ్చరిక చేశారు.

దేశంలో ఎన్నికలు జరుగుతుండగా శ్రీ శంకరాచార్య ఈ విధంగా ఉద్రేకభరితమైన ప్రసంగాలు చేయడం వెనుక రాజకీయోద్దేశాలు లేవని చెప్పినా నమ్మడం కష్టంకాదా? గోవధ నిషేధోద్యమాన్ని కొన్ని రాజకీయపక్షాలు స్వప్రయోజనాలకు వినియోగించుకొంటున్న సంగతి ఆయనకు తెలియదా? తెలిసి, ఈ సమయంలో ఇట్టి ప్రకటనలు చేయడం వాటికి ఉపయోగకరమని, అధికారంలో వున్న పార్టీపట్ల విద్వేషం పెంపొందిస్తుందని వారికి తెలియదా? అయినప్పుడు గోవధ నిషేధ సమస్యకు, ఎన్నికలకు సంబంధం లేదని వేరే చెప్పడం దేనికి?

శ్రీ పాటిల్ ప్రకటనకు సమాధానంగా సాధువులు కూడా రాజకీయాలలో జోక్యం చేసుకోవడం సమంజసమేనని శ్రీ శంకరాచార్య పేర్కొన్నారు. సాధువులు రాజకీయాలలో ప్రవేశించరాదని నిషేధం లేకపోవచ్చు. కాని, రాజకీయాలలో ప్రవేశించిన తర్వాత,వారిని తదితర రాజకీయ వేత్తలతో సరి సమానంగానే ఎవరైనా పరిగణిస్తే అందుకు వారు అభ్యంతర పెట్టే అధికారం వుండదు.

ఏమైనా, తిరిగి నిరాహారదీక్షకు దిగగలమని శ్రీ శంకరాచార్యుల వారు ప్రకటించడం శోచనీయం. ఒక వంక ప్రభుత్వం గోవధ నిషేధ సమస్యను పరిశీలించడానికి నిష్పాక్షికంగా ప్రయత్నిస్తున్నది. దాన్ని బెదిరింపుల ద్వారా లొంగ దీయడానికి భీష్మ ప్రతిజ్ఞలు పట్టడం అనుచితం. అది ప్రజాస్వామ్యధర్మం ఎన్నటికి కానేరదు.

వ్యవసాయానికి సహాయం

అమెరికా ఇటీవల ప్రకటించిన ఇరవై లక్షల టన్నుల ఆహార ధాన్యాల సహాయానికి సంబంధించిన ఒప్పందంపై వచ్చే వారంలో ఢిల్లీలో సంతకాలు జరుగబోతున్నాయి. ఈ ఆహార ధాన్యాల ఖరీదు 15 కోట్ల డాలర్లు. అయితే ఈ మొత్తాన్ని మనం డాలర్లలో చెల్లించనక్కర లేదు. పి. ఎల్ 480 పథకం క్రింద మనకు అందుతున్న ఆహార ధాన్యాలకు పరలెనే ఈ మొత్తాన్ని కూడా — సుమారు 112 కోట్ల రూపాయలు — రూపాయలలోనే అమెరికాకు చెల్లించవచ్చు.

అయితే, అమెరికా ఈ ఒప్పందం సందర్భంలో ఒక షరతు విధించవచ్చునని తెలుస్తున్నది. ఈ 112 కోట్ల రూపాయలలో అధిక భాగాన్ని వ్యవసాయం మీదనే తిరిగి ఖర్చు పెట్టాలన్నది ఈ షరతు

మనం డబ్బు పెట్టి ఆహార ధాన్యాలను కొనుక్కుంటున్నప్పుడు, దానికి అమెరికా షరతులను విధించడం బాగాలేదని విమర్శించేవారు లేకపోలేదు. అయితే ఈ విమర్శలో ఏ మాత్రం పసలేదు. మనం అమెరికన్ ఆహార ధాన్యాలను డబ్బుపెట్టి కొనుక్కుంటున్నప్పటికి,ఆ డబ్బును తిరిగి ఇండియాలోనే అమెరికా ఖర్చు చేస్తున్నది. ఈ విధంగా అమెరికాకు ఇండియాలో నిల్వ తేలిన రూపాయల నిధి వచ్చే వారంలో జరగనున్న ఒప్పందపు మొత్తంతో కలిపితే రెండు వేల కోట్ల రూపాయలు కానున్నది. ఈ మొత్తాన్ని మన దేశ ప్రయోజనాలకు భంగకరం కానివిధంగా ఖర్చుచేసే హక్కు అమెరికాకు వున్నది. దానిలో అధిక భాగాన్ని మన దేశాభివృద్ధి పథకాలకు సహాయకరంగా అమెరికా వినియోగిస్తానంటే మనం అడ్డు చెప్పవలసిన పనిలేదు అందులో ముఖ్యంగా, వ్యవసాయాభివృద్ధి పథకాలకు వినియోగించాలని అమెరికా సూచిస్తే అభ్యంతరం అసలే చెప్పనక్కర లేదు.

1971 తర్వాత అమెరికా నుంచి ఏవిధమైన ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఆహార సహాయాన్ని మనం స్వీకరించరాదని కేంద్ర ప్రభుత్వం ఒక దృఢ నిశ్చయానికి వచ్చింది. ఆ తర్వాత కూడా ఆహార ధాన్యాల దిగుమతి స్వల్పంగా అవసరం కావచ్చు కాని, దానికి రూపాయలలోనే చెల్లించడం వంటి సదుపాయ లేమీ మనం కోరబోము. ఇది మనకు మితిమీరిన భారం కాగలదు కనుక, ఆనాటికి మనం సాధ్యమైనంత స్వయంపోషకత్వాన్ని సాధించుకోవడం తప్పనిసరి అవుతుంది.

వచ్చే నాలుగేళ్ళలో ఆహార రంగంలో మన స్వయంసమృద్ధి ఆశయం ఫలిస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానం మనం కొత్తగా రూపొందించిన వ్యూహం అమలుకు మనం చేసే కృషిపై ఆధారపడి వుంటుంది. ఎక్కువ భూమిని మేలురకం విత్తనాల నేద్యం క్రిందికి తీసుకురావాలి ఈ విత్తనాలు హెచ్చు దిగుబడిని ఇవ్వడానికి పూర్వంకంటె ఎక్కువగా రసాయనికపు ఎరువులను వాడాలి. కొత్తగా మనం నెలకొల్పుతున్న కర్మాగారాలు మన ఎరువుల అవసరాలను సాధ్యమైనంత ఎక్కువగా తీర్చగలగాలి. ఇంతే కాక, మేలురకం విత్తనాలతో, రసాయనికపు ఎరువులతో మనం అమలు జరుపనున్న వ్యూహం ఫలప్రదం కావడానికి నీటి వనరులు సమృద్ధిగా వుండాలి

పది, పన్నెండేళ్ళకు పైగా మనకు ప్రత్యేక సదుపాయాలతో ఆహార సహాయాన్ని అందజేస్తున్న అమెరికాపై ఎల్లకాలం మనం ఆధారపడడం వాంఛనీయమూ కాదు, అట్టి అవకాశమూ ఒకపై వుండదు. అందుచేత తక్షణావసరాలను గడుపుకొనడానికి అమెరికా సహాయాన్ని ఉపయోగించుకుంటూ, మరి నాలుగేళ్ళలో ఆ సహాయం ఇంత భారీఎత్తున అవసరం లేని విధంగా వ్యవసాయాభివృద్ధిని సాధించాలి. రేపు అధికారంలోకి రానున్న కొత్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొదటగా శ్రద్ధ చూపవలసింది ఈ విషయంపైనే.

లెఫ్ట్-రైట్-లెఫ్ట్-రైట్-

చైనాలోవలె ఇండియాలో కూడా రెడ్‌గార్డులు బయలు దేరారు. వీరు మొన్న కేరళ రాజధాని త్రివేంద్రంలో కుడ్య వార్తాపత్రిక కూడా అంటించారట. దానిలో లెఫ్టు కమ్యూనిస్టులలోని "రివిజనిస్టులపై", ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌పై వారు విరుచుకుపడారట. చైనాలో తమ సోదరులు చేస్తున్నట్లు శ్రీ నంబూద్రిపాద్‌ను వీధులలో ఈడుస్తామని కూడా వారు బెదరించారట.

ఈ రెడ్‌గార్డులు అతివాదులలో అతి అతివాదులై వుండాలి.చైనీస్ నాయకత్వంలో వచ్చిన చీలికలే ఇక్కడి లెఫ్టిస్టులలోకూడా బయలుదేరిన పని, కొందరు మావోను అభిమానిస్తుండగా, మరికొందరు లియాను సమర్థిస్తున్నారని ఇటీవల ఒక వార్త వచ్చింది. దానికి నిదర్శనమే కేరళ రెడ్‌గార్డులు కావచ్చు.

1962 ఎన్నికల తర్వాత ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి పోయింది. 1967 ఎన్నికల తర్వాత నాలుగుగా చీలిపోవచ్చునేమో లెఫ్టిస్టులు చీలిపోతే వారిని రైట్ లెఫ్టిస్టులని,లెఫ్టు లెఫ్టిస్టులని వ్యవహరించాలి రైటిస్టులు చీలిపోతే రైట్ రైటిస్టులుగా, లెఫ్ట్ రైటిస్టులుగా వ్యవహరించాలి.వీరు కాక రెండు కమ్యూనిస్టు పార్టీలలోను సెంట్రిస్టులని(మధ్యమవాదులు) వేరే వున్నారట వారిలో కూడా తిరిగి రైట్ సెంట్రిస్టులు, లెఫ్ట్ సెంట్రిస్టులు బయలు దేరవచ్చు.

చివరికి ఇదంతా పెద్ద గందరగోళంగా తయారవుతుంది. ఇన్ని కమ్యూనిస్టు పార్టీలూ వేర్వేరుగా ఎన్నికలలో పాల్గొనడానికి ముందుకు వస్తే అన్నిటికి వేర్వేరు గుర్తులు కేటాయించడం పెద్ద ఇబ్బందే. ఇప్పటి నుంచి ఈ గుర్తుల గురించి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆలోచించడం మంచిదేమో! సుత్తి—కంకి, చుక్క—సుత్తి, కంకి—చుక్క.....

రాజధానిలో!

నాటకకళ — రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు

నాటక కళాభివృద్ధికి రాజధానిలో రవీంద్రభారతి నిర్మించారు. రవీంద్రభారతి నిర్మాణంతో నిజంగానే రాజధానిలో నాటకకళాభివృద్ధి జరిగింది.

దాదాపు పదిహేడులక్షల రూపాయలు ఖర్చుపెట్టి రవీంద్రభారతిని నిర్మించి, మరొక మూడు లక్షలు అదనపు ఖర్చుతో ఆ థియేటర్‌ను ఇప్పుడు "ఎయిర్ కండిషన్డు" చేస్తున్నారు. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి థియేటర్‌లోని ఎయిర్ కండిషన్డు ప్లాంట్ పని చెయ్యడం ప్రారంభిస్తుంది.

థియేటర్‌లో కూర్చుని నాటకాలు చూచేవాళ్ళకు "ఆల్ ఫూల్స్‌డే" నాడు, అంటే ఏప్రిల్ పన్నెండు అంతా ఆనందంగా చల్లగా వుంటుందేమోగాని, నాటకాలేసేవాళ్ళు మాత్రం ఆ రోజున ఏప్రిల్ ఫూల్స్ అయిపోతారు. కారణం, ఆ రోజునుంచి రవీంద్రభారతి అద్దె రెట్టింపు పెరిగిపోతుంది. ఇచ్చుకోగల కంట్రాక్టు నాటకాల ప్రదర్శనలు ఇచ్చుకొనగలిగినా, ఇవ్వలేని ఔత్సాహిక నాటక సమాజాలు. నాటకాలు వెయ్యడం మానేస్తాయి.

ఔను, నిజంగానే, రవీంద్రభారతి అద్దె పెరిగితే ఔత్సాహిక నాటక సమాజాలకు నాటకాలువెయ్యడం సాధ్యంకాదు.

రవీంద్రభారతి పుణ్యమా అంటూ గత నాలుగేళ్ళలో రాజధానిలో తలెత్తి నూరుకు పైననే వున్న ఔత్సాహిక నాటక సమాజాలు మళ్ళీ రవీంద్రభారతి పుణ్యాన ఏప్రిల్ 1 వ తేదీనుంచి నాటకాలు వెయ్యడం మానివేయవలసి వస్తుంది.

రవీంద్రభారతి అద్దె నూటయాభై నుంచి ఏప్రిల్ 1 వ తేదీనుంచి మూడువంద లవుతుంది.

మన అమెచ్యూర్ అసోసియేషన్స్ సాధక బాధకాలు మనకు తెలియనివి కావుగా! ఉరికినే వచ్చి నాటకాలు చూసి బొమ్మంటేనే వచ్చేవాళ్ళు చాలా తక్కువ. అందులో డబ్బిచ్చి ఎమెచ్యూర్ నాటకాలు చూసేందుకు టిక్కెట్లు కొనమంటే ఎవరుకొంటారు

చెప్పండి. అందుకే నాటకం వెయ్యదల్చుకున్న సమాజాలు ముందుగా మహారాజ పోషకులను వెతుక్కుంటాయి కాళ్ళు, కడుపులు పట్టుకుని చందాలు పోగుచేసే వాళ్ళను బతిమాలి రెండువందల రూపాయలు పోగుచేసేసరికి తలప్రాణం తోకకువస్తుంది. "అందులోనే సమర్త, అందులోనే పెళ్ళి, అందులోనే పురుడు..." అంటే కుదిరేపని కాదు కాబట్టే, ఆంధ్ర ప్రభుత్వం ఆ రోజులలో రవీంద్రభారతి అద్దె నూటయాభై రూపాయలకు కుదించారు. ఆ మొత్తంలో రైట్లు, మైకు, కర్టెన్లు, కుర్చీలు సమస్తం రెడీమేడ్‌గా దొరకడంవల్ల రాజధానిలో అమెచ్యూర్ అసోసియేషన్స్‌కు ఒక పెద్ద చేయూత దొరికినట్టయింది. పది నాటకసమాజాలల్లా పదింతలై పెరిగినాయి. అప్పోసప్పో చేసి, అద్దెకట్టి, నాటకం వెయ్యడం, నాటకాన్నిచూసిన తరువాత పెద్దలెవరైనా ఉత్సాహంగా ఆ నాటకం వేసినవారికి ధనసహాయం చేస్తే, ఆ అప్పులు తీర్చుకోవడంతో ఇంతకాలం నాటక సమాజాలు కాలక్షేపం చేస్తూవచ్చాయి.

రవీంద్రభారతికి అభ్యోనింపబడి ఒక మంచి నాటకాన్ని చూడగలిగి మన్న సంతృప్తి ప్రేక్షకులకు కలిగేది. ఖర్చులుపోను డబ్బు మిగిలితే యేం మిగలకపోతే యేం, అన్ని హంగుతోటి రవీంద్రభారతిలోనే ఒక నాటకాన్ని ప్రదర్శించి సహృదయుల చేత ఔననిపించుకున్నామన్న సంతృప్తి నాటక సమాజం వారికి మిగిలేది.

ఉభయులకు కలిగే ఈ సంతృప్తివల్లనే రవీంద్రభారతికి నిత్యం బుక్కింగులుండేవి. నిత్యం రవీంద్రభారతిలో కళకళలాడుతూ దీపాలు వెలిగేవి.

ఇప్పుడు రవీంద్రభారతి అద్దెక్రిందే మూడువందల రూపాయలు ఒక్కమాటుగా చెల్లింది. దానికి అదనంగా దీపాటిట్టు కూడా ముందుగానే కట్టాలంటే, నాటకం వేసే సమాజానికి ఆ నాటకంవల్ల, కనీసం నాలుగు వందల రూపాయలు నికరంగా లాభం వస్తుందన్న గట్టి హామీ ముందుగా ఏర్పడాలి.

నాలుగువందల రూపాయల నికరలాభం ఆ నాటకానికి వచ్చేట్టుంటే అది ఔత్సాహిక నాటకసమాజం ఎలా అవుతుంది? ఏ కంట్రాక్టరైనా, ఇట్టి ఆ నాటకాన్ని కాంట్రాక్టుకు పుచ్చుకుని, ప్రొఫెషనల్ నాటకం చేసేస్తాడు. లాభం వస్తుందన్న హామీ లేకపోతే అ సమాజం ఔత్సాహిక సమాజంగా చెలామణీ అవుతోంది. ఆ హామీ లేకపోతే అనాడు ప్రభుత్వం రవీంద్రభారతి అద్దె నూటయాభై రూపాయలకు కుదించింది.

మరి, ఇప్పుడు అద్దె పెరగడంలో ఔత్సాహిక నాటక సమాజాలు రవీంద్రభారతిలో నాటకం వెయ్యడానికి జంకుతారు. ప్రయోగాత్మక నాటకాలకు అసలే ఈ పరిస్థితులలో రవీంద్రభారతిలో తావు వుండదు.

అన్ని నాటకాలు పెద్ద పెద్ద టికెట్లిచ్చి, చూడాలంటే ఎవరికి సాధ్యమవుతుంది. ఏదో ఆహ్వానాలు వస్తే చూడాడమనుకునే మధ్యతరగతి ఉద్యోగులు, ఆహ్వానాలు పంపే ఔత్సాహిక నాటక సమాజాలు, నాటకాలు వెయ్యడం మానేస్తాయి కనుక, నాటకాలు చూసించే ఆహ్వానాలందవు కనుక రవీంద్రభారతికి వెళ్ళే వారి ఇక వుండ .

రవీంద్రభారతి అద్దె రెట్టింపు చెయ్యడంరవీంద్రభారతిలో పనిచేసేకొందరు ఉద్యోగస్తులకు సామాన్య విషయమే కావచ్చు, రవీంద్రభారతిని ఎయిర్ కండిషన్డ్ చేస్తే, ప్రతి ప్రదర్శనకు కేవలం ఎలక్ట్రిసిటీకిగాను, అయే ఖర్చు రెండు వందలైనందున ప్రతిప్రదర్శనకు అద్దెగా మూడు వందల రూపాయలు వసూలు చెయ్యడం చాలా సబబనివారంతా వాదించవచ్చు. ప్రభుత్వం దానిని ఒప్పుకుని లద్దె పెంచడాన్ని వారించమంటూ రాజధానిలోని ఔత్సాహిక సమాజాలు సమర్పించుకునే వినతి పత్రాలను త్రోసి వేసినా, త్రోసివెయగ్యావచ్చు.

కాని అందరూ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి.

నాట కోద్యమంపైన ఒక సాంఘిక దాధ్యత కూడా వుంది.

నాటకం చూడడం. నాటకాన్ని చూపించడం ఒక సాంఘిక మర్యాద కూడా.

కుటుంబంతో వెళ్ళి నాటకం చూడడం, సహృదయులతో నిండిన ప్రేక్షక సమాజానికి నాటకం చూపడం, ఒకసాంఘిక వేడుకగా సాగిపోతూవుంటే మనద్వారా నాటకోద్యమంఅనేకసాంఘికోద్యమాలకే ఒక బలిష్ఠమైన బేస్ (ప్రాతిపదిక) రవీంద్రభారతివల్ల రాజధానిలో ఏర్పడుతుంది.

కళా సంవిధానంలోగాని, నటనలోగాని, ప్రదర్శనాలలోగానివెయ్యాలనుకున్న ప్రయోగాలకు తక్కువ ఖర్చుతో కూడిన నాటకరంగం ఉపకరించినట్టు లక్షలాది రూపాయల ఖర్చులోకూడిన సినిమారంగం ఉపకరించదు. ప్రయోగం విఫలమైతే నాటకంలో అంత బాధ లేదు.

అందుకే పాశ్చాత్య దేశాలలో సినిమావ్యక్తులు వెయ్యదల్చుకున్న ప్రయోగాలు ముందుగా నాటకరంగంపై ప్రయోగిస్తారట.

మహోద్యమాలను సామాజికులలో ప్రచారం చెయ్యడానికి నాటకాలు ఉపకరించినంతగా మరే ఇతర సాధనాలు ఉపకరించలేవు.

అందుకే పెద్దలు సాంఘికోద్యమాలకు ప్రాతిపదిక నాటకోద్యమాలని అంటారు.

ఏమిటిదంతా శుద్ధగా థియేటర్‌ను ఎయిర్ కండిషన్ చేసి, అద్దెమీద నూటయాభై పెంచితే ఏమిటి రభస. అని రవీంద్రభారతి ఉద్యోగులు, సాంస్కృతిక శాఖామాత్యులు తుష్ణీంభావంచూపించవచ్చు.

దానికి సమాధానం ఒక్కటే.

రవీంద్రభారతితో విశ్వకవి రవీంద్రుని సంస్మరించడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు. రవీంద్రభారతిని కేవలం "కమర్షియలైజ్" చేసి, డబ్బున్న పెద్దవారికి మాత్రమే పరిమితం చెయ్యడానికి కాదు.

నాటకోద్యమం సామాన్య సామాజికులతో బలంగా పెనవేసుకు పోవడానికే ఆ థియేటర్ నిర్మాణం జరిగింది.

ఆ థియేటర్‌ను ఇప్పుడు "కమర్షియలైజ్" చేస్తే, రాజధానిలో నాటకోద్యమానికి నిజంగానే గొడ్డలి పెట్టు కాగలదు..

—సుబ్బారావు

మద్రాసు నగరంలో ఎన్నికల సంరంభం

మూడు, నాలుగు వారాలుగా నగరంలో వాడవాడనా, వీధివీధినా కనబడుతూ వచ్చిన ఎన్నిక ప్రచారకుల ఊరేగింపులు,వినబడుతూ వచ్చిన బహిరంగ సభలలో నినాదాలు సోమవారం (ఫిబ్రవరి 18వ తేదీ) సాయంకాలానికి ఒక్కమాటుగా సమసిపోయాయి. ఎన్నికల పరిణామాలు అటుంచి. నగరంలో కొంత కాకపోతే కొంత యినా శాంతి, నిశ్శబ్దాలను కోరుకునే పౌరజనులు మాత్రం బ్రతుకుదేవుడా అని ఒకపెద్ద నిట్టూర్పు విడిచారని అనుకుంటాను. కనీసం నామటుకు నాకు నేను చేసిన పని అది. నాబోటి సామాన్య ప్రజలు, ఇన్ని రోజులు, పగలు, రాత్రి కూడా ప్రశాంతమైన నిద్రకు నోచుకోనివారు నందల లెక్కనో, వేల లెక్కనో వుంటారని ఊహించడం సాహసం కాదేమో!

మద్రాసు నగరంలో ఈ ఎన్నికలలో ఏర్పాటు చేసిన నియోజకవర్గాలు - రాష్ట్ర కాసనసభకు సంబంధించినవి 12, లోకసభకు సంబంధించినవి రెండు. నగరం మొత్తాన్ని దక్షిణ, ఉత్తర మద్రాసుల క్రింద విభజిస్తే. మొదటి ప్రాంతానికి సగమూ, రెండవ ప్రాంతానికి సగమూ నియోజకవర్గాలు సరిసమానంగా కేటాయింపబడ్డాయి. ఎంత ముఖ్యమైనదైనా ఒక్క నగరంలోని ఎన్నికలు దేశపు,కనీసం రాష్ట్ర మొత్తం భవిష్యత్తాన్ని నిర్ణయింపలేవు.

కాని, కొన్ని కొన్ని చోట్ల అక్కడ పోటీ చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల వ్యక్తిత్వాన్నిబట్టి, వారి పార్టీల ప్రతిష్ఠనుబట్టి ఆ నియోజకవర్గాలు కీలక స్థానాలుగా పరిగణింపబడుతున్నాయి. ఇటువంటివాటిలో దేశం మొత్తంమీదనే చారిత్రాత్మకమైన పోటీ ఉత్తర బొంబాయిలో శ్రీ వి. కె. కృష్ణ మీనన్ (ఇండిపెండెంట్), శ్రీ ఎస్. జి. బార్వే (కాంగ్రెస్)లకు మధ్య జరుగుతున్న పోటీ. మన దేశంలోనేగాక, ఇతర దేశాలలో కూడా ఈ పోటీ ఫలితం కోసమై ఎంతోమంది రాజనీతిజ్ఞులు ఎదురుచూస్తున్నారు. ఇంకొకటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీగారలు పోటీ చేస్తున్న ఆరాంబాగ్ నియోజకవర్గం. మూడవది. డి. ఎం. కె. పార్టీ స్థాపకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై పోటీ చేస్తున్న దక్షిణ మద్రాస్ పార్లమెంటరీ నియోజకవర్గం.

కీలకమైన పోటీ

శ్రీ అన్నాదురైకు పోటీగా నిలుచున్న వ్యక్తి కార్మిక వర్గాలలో నుంచి పలుకుబడిగల, కాంగ్రెస్‌లో యువతరానికి చెందిన నాయకుడు శ్రీ కె. గురుమూర్తి, 1962



ఎన్నికలలో శ్రీ అన్నాదురై కాంచీపురం నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీచేసి వోడిపోయారన్న విషయం పాఠకులకు తెలిసిందే. ఆ తరువాత ఆయనను తన పార్టీ అనువరులు రాజ్యసభకు ఎన్నికచేసి పంపించారన్న విషయంకూడా తెలిసిందే. ఈసారి ఆయనను ఎలాగైనాసరే గెలిపించాలన్న ఆతురత ఆ పార్టీ కార్యకర్తలలో బాగా విపరీతమవుతూ వచ్చింది.

అందుకుగాను క్రిందటిసారి దక్షిణ మద్రాస్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజం రామస్వామిని వోడించి డి. ఎం. కె. కి విజయాన్ని సాధించిన యువకుడు శ్రీ కె. మనోహరన్, తాను మరొక చోటుకి తప్పుకుని (అంటే ఉత్తర మద్రాసుకు) తన చోటును పార్టీ నాయకునికి అందచేసిన వైనం చూస్తే, విజయానికి ఏమాత్రం అవకాశం ఎక్కడ వున్నా సరే, దానిని వదలిపెట్టడం లేదని చెప్పక చెప్పుతుంది, ఈమాటు తాను వోడిపోయినట్టయితే, రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పుతాననో, లేక తమ పార్టీ కార్యకలాపాలను కట్టివేయ గలననో బహిరంగ సమావేశాలలో శ్రీ అన్నాదురై పదేపదే నొక్కిచెప్పినట్టు త్రోతలు చెప్పుకుంటున్నారు.

ఈ మాటలు వారి భావి కార్యక్రమ నిర్ణయానికి ఆధారాలు అయినా, కాకపోయినా తమ ఆత్మవిశ్వాసానికి నిదర్శనాలుగా ప్రజాబాహుళ్యం అర్థం చేసుకోగలరని వారి నమ్మకం, వర్యవసానం ఎవరు చెప్పగలరు? నాలుగు రోజులలో అదే తెలియగలదు.

ప్రజలలో నూతనోత్సాహం

బుధవారం (ఫిబ్రవరి 15 వ తేదీ) నాడు నగరమంతా పోటింగు జరిగింది. మొత్తం మీద నూటికి అరవై, డెబ్బై మంది వోటు చేసినట్టు ఎన్నికల ఉద్యోగుల అంచనా, సంపూర్ణంగా అన్ని వర్గాల ప్రజలు ఈసారి క్రిందటిసారి కంటె ఎక్కువ ఉత్సాహాన్ని కనబరచిన విషయం చూచిన వారందరికి తేటతెల్లమవుతుంది. ఆ రోజు ఉదయం వదకొండు గంటలకు పోలింగు స్టేషనుకు ఈ వి లేకరి వెళ్ళేటప్పటికే పెద్ద, పెద్ద క్యూలలో బారులుతీరి ఓటర్లు వేచివున్నారు. పని బిడ్డలను వంకన పెట్టుకుని వచ్చే తల్లులు, ఇతరుల సహాయం లేనిది నడవలేని వృద్ధులు, అంధులు. వికలాంగులు అంతా మంచి పట్టుదలతో పోలింగు స్టేషన్‌లకు తయారయ్యారు. వరదా శ్రీలు పుష్పుల జన సమర్థం కొంత తగ్గిన తర్వాత మధ్యాహ్నం రెండు, మూడు గంటలకు ఇళ్ళనుంచి బయలుదేరారు, కిందటిసారి కొంత నిస్పృహకు, నిరుత్సాహానికి గురియైన ప్రభుత్వోద్యోగులు, ఇతర విద్యావంతులైన మధ్యతరగతి ఓటర్లు ఈసారి బాగా మేలుకొని వున్నారు. పార్టీల జయాపజయాలు ఎలా గున్నా ఇది ప్రజాస్వామ్య నిర్వహణకు శుభసూచనయే కదా!

ఉత్తర మద్రాసు ప్రాంతంలో పోటీలు తక్కువైనవి కావు. పార్లమెంటరీ స్థానానికి పోటీ చేసినవారు కాంగ్రెసు తరపున శ్రీ ఎస్. సి. సి. ఆంతోనీపిళ్ళే, డి.ఎం.కె. తరపున శ్రీ కె. మనోహరన్. వోటింగు అయిపోయిన తరువాత కూడా వీరిద్దరిలో విజయానికి ఎవరికి ఎక్కువ అవకాశం వుంటుందో ఎవరూ చెప్పలేకుండా వున్నారు. ఇదివరకు జరిగిన ఎన్నికలలో ఒకమాట శ్రీ పిళ్ళే పి. ఎస్. పి. తరపున అదే నియోజకవర్గంలో నిలుచున్న కాంగ్రెసు అభ్యర్థిని వోడించడం.మరొకమాట కాంగ్రెసు అభ్యర్థిగా రూపొందడం ఒక విశేషమైన మార్పు, తద్వారా కార్మిక నాయకుడుగా (వి. అండ్ సి. కార్మికుల సంఘానికి పాతికేళ్ళకు పైగా ఈయన అధ్యక్షుడు) తనకు గల పలుకుబడిని, కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగాగల ప్రతిష్ఠ, ప్రావీణ్యతలను ఒకేబోట చేర్చుకోవడానికి ప్రయత్నించి వుండవచ్చు. కాని, ప్రస్తుతం వున్న పరిస్థితులలో సామాన్య ప్రజలలో ఉద్రేక పూరితమైన ప్రచార పద్ధతులలో అరిచిన డి. ఎం. కె. ఎదుట ఎంతవరకు నెగ్గగలదో చెప్పలేము. అసెంబ్లీ స్థానాలకు పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థులవల్ల ఈయనకు ఎంత సహకారం లభించిందో కూడా గట్టిగా చెప్పడానికి వీలులేదు.

శ్రీమతి జ్యోతి అవకాశం

అసెంబ్లీ స్థానాల విషయంలో దక్షిణ మద్రాస్ ప్రాంతంలో అరు స్థానాలలో కాంగ్రెసుకు ఒక్కటి లభించినా లాభమేనని అభిజ్ఞుల అంచనా. ఆ ఒక్కటి ఎగ్మూరు నుంచి పోటీచేస్తున్న శ్రీమతి జ్యోతి వెంకటావలానికి (ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వంలో ఆరోగ్య మంత్రిణి. దక్కవచ్చునని కొందరి అభిప్రాయం. మిగిలిన అయిదు డి. ఎం. కె. కి పోతే ఎవ్వరూ ఆశ్చర్య పడరు. ట్రిప్లికేన్ లో పోటీచేసింది, అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. ఆర్. నెడుంచెడియన్ (డి. ఎం. కె. నాయక శ్రేణిలో రెండవ వాడు, శ్రీ అన్నాదురైకి కుడి భుజంవంటి వాడు అని చెప్పుకోవాలి) కాంగ్రెసు అభ్యర్థి పేరు (శ్రీ ఎం. ఎస్. సంబంధము) త్యాగరాయనగర్‌లో డి. ఎం కె. తరపున పోటీచేసిన వ్యక్తి తమిళ లలకు కథుగం నాయకుడు శ్రీ ఎం. సి. శివజ్ఞానగ్రామణి. ఈయన తమిళ భాషలో గొప్ప వక్తగానే గాక, ప్రాచీన తమిళ సాహిత్యంలో పండితుడుగా పేరొందాడు. (ఈయన గ్రంథానికి ఈ సంవత్సరమే కేంద్ర సాహిత్య అకాడమీ వారి బహుమతి కూడా అందింది) ఈ స్థానానికి కాంగ్రెసు తరపున నిలుచున్న వ్యక్తి శ్రీ కె. ఎం. సుబ్రహ్మణ్యం. స్థానిక మునిసిపల్ రాజకీయాలలో కొంత అనుభవంకల వ్యాపారస్థుడు.మైలాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వక్తికా రవయితగా కొన్నాళ్ళు పనిచేసిన శ్రీ వి. ఆర్. రాధాకృష్ణన్, ఈయన ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలానికి సన్నిహితుడు. కాని అసెంబ్లీ సభ్యుడు (డి. ఎం. కె.) శ్రీ అరంగన్నాళ్‌ను కదలించగలడా అనేది అనుమానాస్పదం. ఇదే విధంగానే సైదాపేటలో డి. ఎం. కె. కు చెందిన శ్రీ ఎం. కరుణానిధిని, లోజండ్ టైట్సులో మతిఅగనాన్‌ను ఓడించడం దుస్సాధ్యం అని అక్కడి పిటర్లు చెప్పుకుంటున్నారు.

ఉత్తర మద్రాస్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఇంతకంటె ఎక్కువ అవకాశాలు వుండవచ్చు అని పత్రికా విలేకరుల టీహౌస్, హార్బర్ స్థానంలో శ్రీ హాజా షరీఫ్, పాకలి పేటలో మాయాండిసామి, టేసిన్ బ్రిడ్జిలో శ్రీ కె. రామదాస్, పార్క్‌టౌన్‌లో శ్రీమతి టి. ఎస్. అనంతనాయకి గారలు నెగ్గడానికి సూచనలు వున్నాయి. మొత్తంమీద 12 అసెంబ్లీ స్థానాలలో అయిదు అయినా కాంగ్రెసు పార్టీకి దక్కవచ్చునని కార్యకర్తలు అంచనా.

నగరంలోనే గాక రాష్ట్రంలో కూడా కొన్నికొన్ని కీలక స్థానాలున్నాయి. వాటిలో అసెంబ్లీకి నిలుచున్న ముఖ్యమంత్రి స్థానం చెంగల్‌పట్టు జిల్లాలోని శ్రీ పెరు దురూరు. ఆ

ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దులో వివాదగ్రస్త గ్రామాలు

ఇష్టం వచ్చిన రాష్ట్రంలో ఓటు చేయడానికి అనుమతించినట్టు అధికార వార్త

తువవేశ్వర్, ఫిబ్రవరి 17—

ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో, ఉభయ రాష్ట్రప్రభుత్వాలు తమకు చెందినట్టు వాదిస్తున్న కొన్ని గ్రామాలకు చెందిన 953 మంది ఓటర్లు తమ ఓట్లను తమ ఇష్టం వచ్చిన రాష్ట్రంలో పోల్ చేసుకొనడానికి అనుమతించినట్టు నేడిక్కడ అధికార యుతంగా తెలియవచ్చింది.

ఏ రాష్ట్రంలోను ఓటుచేయని వారు తిరిగి ఓటు చేసుకొనడానికి అనుమతిస్తారట.

కోరాపుట్ జిల్లాలో "కోటియా" అనే పేరుతోవున్న ఈ గ్రామాలు ఒరిస్సాలోని నందపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోవి.

గత మూడు ఎన్నికలలోను ఈ గ్రామస్థులు ఒరిస్సాలో తమ ఓటను వేశారు. ఈ సంవత్సరంకూడా ఒరిస్సా ఎన్నికల ప్రధానాధికారి ఈ గ్రామాలవారిని తమ ఓట్ల జాబితాలో చేర్చారు.

ఈ ప్రాంతంలో 21 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా సాలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో భాగంగా 15 వ తేదీన ఈ గ్రామాలలో ఎన్నికలు నిర్వహించింది.

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పోలింగు బూత్‌లో ఎనిమిది మందికంటె ఎక్కువ ఓట్లు వేయలేదు.

ఓటర్లను నమోదు చేయడం, పోలింగు బూత్‌ల ఏర్పాటు, ఎన్నికల నిర్వహణ మొదలగు ఏర్పాట్లు ఉభయ ప్రభుత్వాలు చేసినట్టు అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ గ్రామాలలో ఎన్నికలు నిర్వహించిన సంగతిని ఒరిస్సా ఎలక్షన్ కమిషనర్ దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొనిపోగా ఎవ్వరూ ఎట్టి నిర్ణయం గైకొనలేదని వారు తెలియజేశారు.

ఈ గ్రామాలపై పొట్టంగి పోలీసుస్టేషన్ ప్రాంతంపై ఒరిస్సాప్రభుత్వంఅధికారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా ధ్రువపరచినట్టు వీరు పేర్కొంటున్నారు.

ఈ గ్రామాలలో అనుకొన్న ప్రకారం 21వ తేదీన ఒరిస్సా ప్రభుత్వం ఎన్నికలను నిర్వహిస్తుందనికూడా అధికార వర్గంవారు తెలియజేశారు

నర్సంపేట తాలూకా గ్రామంలో కొట్లాట

ముగ్గురికి గాయాలు:
15 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సంపేట, ఫిబ్రవరి 18—వరంగల్లు జిల్లా నర్సంపేట తాలూకా సీతనాగారంలో ఇరువర్గాల మధ్య 14వ తేదీ ఉదయం జరిగిన కొట్లాటలో ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి

ఏరికో ఏడుదొడ్ల పాపిరెడ్డి తలపై మూడు బోట్ల బలమైన గొడ్డలి గాయాలు వున్నాయి. కర్రలతో కొట్టిన దెబ్బలకు ఒక కాలు విరిగింది. ఈయన పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

గాయపడిన వారికి, వెంటనే నర్సంపేట ఆసుపత్రిలో ప్రథమ చికిత్సచేసి, వరంగల్లు గాంధీ హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళారు.

పోలీసులు వెళ్ళి దాడి జరిపిన 15 మందిని అరెస్టుచేశారు.

సీతనాగారంలో శ్రీ ఏడుదొడ్ల పాపిరెడ్డికి మరొక వర్గానికి ఇంతకు ముందువున్న భూముల తగాదాలను, పురస్కరించుకొని ఈ ఎన్నికల సందర్భంలో. ఆ వ్యక్తిగత కక్షలను తీర్చుకోవడానికి సుమారు 40 మంది ఇలా కర్రలు గొడ్డళ్ళతో దాడి జరిపినట్టు భావిస్తున్నారు.

గ్రామములో, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. విచారణ జరుపుతున్నారు.

ప్రతిపాడులో తీవ్రమైన పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 18— గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గంలో తీవ్రమైన పోటీ జరిగింది. ఇక్కడ కాంగ్రెసు, ఇండిపెండెంట్, సంతంత్ర పార్టీ అభ్యర్థుల మధ్య పోటీ బాగావుంది

72 వ యేట 18 వ సారి డిగ్రీ

వారణాసి, ఫిబ్రవరి 18 — డాక్టర్ రాడుబుమార్ బోజ్ అనే వారణాసి పౌరుడు ఇంతవరకు 18 పట్టభద్రులలో ఎం. ఏ డిగ్రీని సంపాదించాడు. మొన్న జరిగిన బెనారస్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయనకు ప్రాచీన భారతీయ చరిత్రలో పరిశోధనకు పి.హెచ్. డి. డిగ్రీ లభించింది. డాక్టర్ బోజ్ వయస్సు 72 సంవత్సరాలు. ఆయనకు హేగ్‌లోని ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కర్ట్ ఆఫ్ లాస్ నిరు ద ప్రదానం చేసింది.

(1 వ పేజీ తరువాయి)

లలో అల్లరి చేయిస్తున్నారని ఈ రోజు కనీసం ఎనిమిది మంది గాయపడినవారిని తాను స్వయంగా చూశానని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అప్రమత్తతకు తాము సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినందుకు, ముందుగా పదే పదే ఆయన్ను హెచ్చరించి నప్పటికీ తగు రక్షణను తన కార్యకర్తలకు కల్పించలేక పోయాడని జరిగిన దౌర్జన్య సంఘటనల అన్నింటికి పోలీస్ సూపరింటెండెంట్ దాన్యత వహించాల్సి ఉన్నదంటూ చెప్పడానికికూడా తమకు చాలా అవమానంగా ఉన్నదని శ్రీ చెన్నారెడ్డి అన్నాడు.

తాండూరు మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులపైకూడా ఈ రోజు దౌర్జన్యం జరిగిందని హైదరాబాద్‌లో కాపుసారాకు పేరుపడిన ధూల్‌పేట నుంచి నాల్గు, అయిదు వందల మంది గూండాలను తొమ్మిది లారీలలో శ్రీ రామచంద్రరావు తెచ్చుకున్నారని డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

నాల్గు, అయిదు కార్లను వారు ధ్వంసం చేశారని శ్రీ మాన్‌కారావు కుటుంబ సమేతంగా మెదకు తగా కారుపై రాళ్ళు విసిరి అద్దాలు పగులగొట్టారని శ్రీ చెన్నారెడ్డి ఆరోపించారు.

ప్రతి గ్రామంలో ప్రతి వారిని బండబూతులు తిట్టి శత్రుత్వం తెచ్చుకున్న శ్రీ రామచంద్రరావు నిస్సహాయ పర్యదౌర్జన్య చర్యలకు వాల్పాడ్డారని వేటి దౌర్జన్యాలకు ఉద్రేకపూరితులయిన కాంగ్రెసు కార్యకర్తలు రెండు వందల మంది ఈ దూషణలో శ్రీ రామచంద్రరావు కారకర్తలపై దాడికి పెడుతుండగా అప్పుడే నన్ను శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

కాని శ్రీ రామచంద్రరావు ఆంతకు ముందే రైల్వే లెవల్ క్రాసింగ్‌వద్ద కారు ఆపుచేసుకుని ఏ కారకులను సమకూర్చుకున్న దౌర్జన్య చర్యలన్నీ శ్రీ చెన్నారెడ్డి ఎం.ఎల్.ఏ ప్రోత్సాహంతో కాంగ్రెస్ వారే కల్పిస్తున్నారని చెప్పారు.

"ఇందిరబెహన్‌కే నా ఓటు"

80 ఏండ్ల వృద్ధురాలి ఆపేక్ష

అహ్మదాబాద్, ఫిబ్రవరి 18— జామ్‌నగర్ లోకసభ నియోజకవర్గంలోని గజ్దాచ్ గ్రామంలో నేడు పోలింగ్ కేంద్రం వద్దకు ఓటువేయడానికి 80 ఏండ్ల వృద్ధురాలువచ్చింది. "ఇందిర బెహన్"కు తాను ఓటు వేయాలని కోరుతున్నట్టు ఆమె పోలింగ్ అధికారులకు తెలియజేసింది.

అయితే శ్రీమతి ఇందిరా గాంధి పోటీచేస్తున్నది ఆ నియోజకవర్గం కాదని పోలింగ్ అధికారులు తెలియజేయడంతో ఆమె నిరాశతో తిరిగి పోయింది.

ట్రక్కు ప్రమాదంలో ఇరువురి మృతి

పదిమందికి గాయాలు

పరేగర్, ఫిబ్రవరి 18— కైనగంజ్ లోకసభ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లకై వెడుతున్న ఉద్యోగుల శకటం షుక్రుల్లాపూర్‌కు 20మైళ్ళ దూరంలో ప్రమాదానికి గురిఅయి ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ మరణించారు మరొక పది మంది గాయపడ్డారు. రోడ్డుపైవెళ్ళే ఒక పైకిలిస్టును డ్రైవర్ కాపాడబోగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారు అస్పత్రిలో చేర్చబడ్డారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది.

రాజమండ్రిలో 75 శాతం ఓట్లు పోలింగ్

రాజమండ్రి, ఫిబ్రవరి 18— రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 73 వేల ఓట్లకు 58 వేల వరకు పోలు అయ్యాయి. కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టులమధ్య పోటీ తీవ్రంగా వున్నది.

బూరుగుపూడి అసెంబ్లీనియోజకవర్గంలో దాదాపు 80 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ కాంగ్రెసుకు, ఇండిపెండెంట్ అభ్యర్థికి పోటీవున్నది.

కడియం (రిజర్వుడు) నియోజకవర్గంలో కాంగ్రెసుకు పెద్దగా పోటీలేదని చెప్పవచ్చు. కాంగ్రెసు అభ్యర్థి అత్యధిక మెజారిటీతో నెగ్గుతారని అనుకొంటున్నారు.

రాజమండ్రి లోకసభ స్థానానికి కర్నూల్ డి. ఎస్. రాజు నిస్సంశయంగా ఎన్నికకాగలరని అనుకొంటున్నారు.

మొత్తంమీద ఈప్రాంతంలో కాంగ్రెసు విజయానికి ఎక్కువ అవకాశాలు కనపడుతున్నాయి.

నరసరావుపేటలో కోలాహలం

నరసరావుపేట, ఫిబ్రవరి 18 — ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్న నరసరావుపేట నియోజకవర్గం నేడు అత్యంత కోలాహలంగా వుంది.

ముఖ్యమంత్రి తరపున కుమారు మూడు బస్సుల నిండా జనం వచ్చారని తెలుస్తున్నది. నరసరావు పేటలో ఇంతమంది జనం ఎప్పుడూ లేరు.

ఏరికో కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన వారు కూడా వున్నారు.

ఇక్కడ ఓటింగ్‌లో కోగులు, అండదు కూడా ఆసక్తితో పాల్గొంటున్నారు.

80 సంవత్సరాల వయస్సు గల అండదు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సైనికులచే పోస్టు ద్వారా ఓటు హక్కు వినియోగం

కలకత్తా ఫిబ్రవరి 18—సిక్కింలోను, నీఫా రంగంలో వున్న పేలాది భారతీయ సైనికులు. అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అనపర్తిలో మందకొడిగా పోలింగ్

కాకినాడ, ఫిబ్రవరి 18 — అనపర్తి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

ముగ్గురు అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోటీ తీవ్రంగా వున్నది. అయితే పోలింగ్ మందకొడిగా జరిగినట్టు తెలుపుతున్నారు.

ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పల్లారి రామకృష్ణ చౌదరి, ఇండిపెండెంట్‌గా శ్రీ వి. వెంకటరెడ్డి. మితవాద కమ్యూనిస్టు పార్టీ తరపున శ్రీ పాల దర్శి పనపరామనుల మధ్య పోటీ తీవ్రంగా వున్నది.

మాస్కో, ఫిబ్రవరి 17— భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా మొన్న సోవియట్ ప్రధానికోసిగిన్‌ను కలుసుకొన్నారు.

మణిపూర్‌లో ఓట్లు లెక్కింపు కార్యక్రమం నిలుపుచేయాలని ఎలెక్షన్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

మణిపూర్‌లో నిన్న ప్రారంభమైన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిలుపుచేయాలని ఎలెక్షన్ కమిషన్ ఆదేశించింది

ఓట్ల లెక్కింపునుఆక్కడ పోలింగ్ పూర్తి అయ్యేవరకు ఆపుచేయవలసిందిగారిటర్నింగ్ ఆఫీసర్లను ఆదేశించాలని మణిపూర్ ఎన్నికల ప్రధానాధికారికి ఎలెక్షన్ కమిషన్ ఒక అత్యవసర సందేశం పంపింది.

నిన్న మణిపూర్‌లో నాలుగు లోకసభా నియోజకవర్గాల పరిధిలోను ఎకటిందారు. నేడు మరి ఎనిమిది నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రారంభమైనది.

మిగిలిన నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు 21వ తేదీన జరుగుతుంది.

కాయి పంపిన ఆదేశాలను మణిపూర్‌లోని రిటర్నింగ్ ఆఫీసర్లు తప్పుగా అర్థం చేసుకున్నారని. అందువల్లనే పోలింగ్ పూర్తికాకుండా ఓట్ల లెక్కింపు ప్రారంభించారని ఎలెక్షన్ కమిషన్‌వారు పేర్కొన్నారు.

నాల్గవ ప్రణాళికలో ఇరిగేషన్ పథకాలు

నికరపరచినట్టు వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— నాల్గవ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచే పిటి పాథదల, వరద నిరోధక పథకాలకు కేంద్ర ప్రభుత్వం తుది రూపం ఇచ్చింది.

నాల్గవ ప్రణాళికలో ఈ పథకాలపై రు. 960 కోట్లు ఖర్చు చేస్తారు. వీనిలో రు. 459 కోట్లు ఇరిగేషన్ పథకాలకు రు. 115 కోట్లు వరద నిరోధక, డ్రైనేజి పథకాలకు ఖర్చు చేస్తారు.

అస్సాంలో ఇరిగేషన్, వరద నిరోధక పథకాలకు రు. 25.77 కోట్లు కేటాయించారు.

నరసరావుపేటలో శ్రీ లాల్‌బహదూర్ పద్దతి సందర్శిస్తున్నారు

అమెరికా నుంచి 20 లక్షల టన్నుల ఆహారధాన్యం

వచ్చేవారం ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

వచ్చే వారం ఇక్కడ సంతకాలు జరుగనున్న 20 లక్షల టన్నుల అమెరికా ఆహారధాన్యాల సరఫరా ఒప్పందంవల్ల లభ్యమయ్యే అమ్మకం సొమ్ములోఅధికభాగాన్ని వ్యవయసాభివృద్ధికి వినియోగిస్తారని తెలుస్తున్నది.

ఏ విధమైన చిక్కులు లేకుండానే ఈ ఒప్పందంపై సంప్రతింపులు దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తున్నది. అయితే అమెరికా రాయబారి చెస్టర్ బోల్జ్ పర్యటన కారణంగా సంతకాలను వచ్చే వారానికి వాయిదా వేశారు.

ఈ మొత్తం సరుకును చెల్లింపు పూర్తిగా రూపాయలలో వుంటుంది. అమ్మకం సొమ్ము వినియోగంలో ఒక ప్రయోజనం రైతులకు ఋణంగా ఇవ్వడం. అయితే వీటిని గురించి ఒప్పందంలో వివరంగా చెప్పలేదు.

ఈ ఒప్పందంతో పిఎల్. 480 ఒప్పందం ఖాతాలో రూపాయి నిధుల మొత్తం దాదాపు 2000 కోట్లకు చేరగలదని భావిస్తున్నారు.

20 లక్షల టన్నుల ఆహారధాన్యాల అమ్మకంపై చేయబడినరూపాయిదీపాజిట్లలో 75 శాతానికి పైగా పి. ఎల్. 480 ఒప్పందం సూత్రాలపై అభివృద్ధి ఋణాలు క్రింద ఇస్తారు.

దీని విలువ దాదాపు 15 కోట్ల డాలర్లు అనగా 112 కోట్ల రూపాయలు.

మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

ఇద్దరు ఇండిపెండెంట్లు, ఒక కాంగ్రెసు, ఒక ఎస్.ఎస్.పి గెలుపు

ఇంఫాల్, ఫిబ్రవరి 17— మణిపూర్ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో నేటి రాత్రి ప్రకటించిన నాలుగు స్థానాలలో ఇద్దరు ఇండిపెండెంట్లు ఒక కాంగ్రెసు, ఒక ఎస్. ఎస్. పి. అభ్యర్థి గెలుపొందారు.

పోటీ లేకుండా ఎన్నికయినవారు కాక, నల్గవ జనరల్ ఎన్నికలలో మొదటిసారి ప్రకటించబడిన ఫలితాలు ఇవే.

ఎస్. ఎస్. పి. వారు ఖురై స్థానాన్ని నిలుపుకొన్నారు. అయితే సింగ్‌జమీ నియోజకవర్గాన్ని ఇండిపెండెంట్‌కు కోల్పోయారు.

ఎన్నికల సంఘర్షణ నివారణకు పోలీసు లాఠీ చార్జి

బెంగుళూరు, ఫిబ్రవరి 18— కోలార్ జిల్లా హుబాల్ నియోజకవర్గంలోని పస్తి గ్రామంలో మొన్న సాయంత్రం ఎన్నికలలో పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు సభలు జరుపుకొనడానికి అనుమతి ఇవ్వగా వారి అనుయాయులు పరస్పరం ఘర్షణ పడడంతో పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠి చార్జి జరిపి మూడు మార్లు గాలిలో కాల్పులు జరిపారు.

మద్రాసు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో రెండవఘట్టం పోలింగ్

నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలలో కూడా ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్టు వార్త

లక్కదీవులలో సమధికోత్సాహంతో తొలిసారిగా జనరల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

జనరల్ ఎన్నికల నాలుగవ ఘట్టం పోలింగ్ సందర్భంగా ఆరు రాష్ట్రాలలోను, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలోను నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమయింది.

లక్కదీవుల ప్రజలు జనరల్ ఎన్నికలలో పాల్గొనడం ఇదే తొలిసారి.

కాలికట్‌లోని లక్కదీవుల సెక్రటేరియట్‌వద్ద అందిన టెలిఫోన్ సమాచారం ప్రకారం జనరల్ ఎన్నికలలో పాల్గొనడం ఇదే ప్రథమం కావడంవల్ల లక్కదీవులప్రజలు ఎన్నికలపట్ల నిశేషాసక్తిని ప్రదర్శిస్తున్నారు. లక్కదీవుల నుంచి లోకసభకు ఒక ప్రతినిధిని పంపుకొనవలసి వున్నది.

పోలింగ్ ప్రారంభం కావడానికి ఇంకా మూడు గంటల ముందుగానే పిట్టల పోలింగ్ కేంద్రాలముందు బారులుతీర్చి నిలబడినట్టు వార్తలు అందాయి. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు లక్షదీవులలో 40 శాతం ఓటర్లు ఓటు చేసినట్టు తెలియవచ్చింది. మొత్తం అయిదుగురు అభ్యర్థులు (అంతా ఇండిపెండెంట్లు) ఈ లోకసభ స్థానానికి పోటీ చేస్తున్నారు.

గుజరాత్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో రెండవ రోజు పోలింగు సమ్మరంగా సాగుతున్నట్టు వార్తలందాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్న నరసరావుపేట నియోజకవర్గానికి కూడా నేడు జరుగుతున్నది.

రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూరులోను, ఉదయపూర్, అంబర్ పట్టణాలలో పోలింగ్ సమ్మరంగా సాగుతున్నది.

మద్రాసులో

మద్రాసు, ఫిబ్రవరి 18— మద్రాసు రాష్ట్రంలోని 12 జిల్లాలకు చెందిన 13 లోకసభ, 78 అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు పోలింగ్ ప్రారంభమయింది.

అసెంబ్లీ, లోకసభ స్థానాలకు మొత్తం 294 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వారిలో 42 మంది లోకసభకు పోటీ చేస్తున్నారు.

ఇందు రాష్ట్ర మంత్రులు— శ్రీ టి. కుమారస్, శ్రీ సి. ఎం. ఎ. మజీద్, రాష్ట్ర అసెంబ్లీ స్పీకరు శ్రీ ఎస్. వేద పాండియన్‌లు పోటీచేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా నేడు పోలింగ్ జరుగుతున్నవి.

పెరుంబాలయం నియోజకవర్గంలో పోలింగ్ బాగా సమ్మరంగా సాగుతున్నది.

కొండ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ చాలా సమ్మరంగా సాగుతున్నది. ఉదయం పది గంటలకల్లా 25 శాతం మంది ఓటర్లు ఓటు చేశారు.

ఉదకమండలంలో రోడ్లు, రోడ్లూలు తమ సంప్రదాయ సిద్ధమైన రంగురంగుల దుస్తులను ధరించి పోలింగ్ కేంద్రాలకు వచ్చారు.

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు నుంచి అందిన సమాచారం ప్రకారం దక్షిణ ఆర్కాటు, రామనాథపురం, మదురై జిల్లాలలోని నియోజకవర్గాలలో మధ్యాహ్నం 12 గంటలకల్లా మొత్తం ఓటర్లలో 40 నుంచి 70 శాతం మంది ఓటు చేశారని తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గాలలో ఓటింగ్ ప్రశాంతంగా సాగుతున్నట్టు చీఫ్‌ఎలక్టోరల్ ఆఫీసర్ తెలియజేశారు.

బొంబాయిలో

బొంబాయి, ఫిబ్రవరి 18 — రెండవ ఘట్టం జనరల్ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని పెద్ద ప్రాంతాలలో 14 లోకసభకు 62 అసెంబ్లీ నియోజకవర్గాలకు నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమయింది.

(మిగతా 4వ పేజీలో)

అస్సాంలో మొత్తంమీద 55 శాతం పోలింగ్

మధ్యప్రదేశ్, బీహార్‌లలో పోలింగ్ సరళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

కొన్ని స్వల్ప సంఘటనలు మినహా నేడు బీహార్, అస్సాం, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలోని 131 పార్లమెంటు, 288 అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది.

అస్సాంలో మిగతా రాష్ట్రాలకన్నా ఒక అరగంట ముందుగా పోలింగ్ ప్రారంభమై అరగంట ముందుగానే సమాప్తమైంది అస్సాంలోని పర్వత ప్రాంతాలలో కొంత మందకొడిగా కన్పించినా మైదానం జిల్లాలలో పోలింగ్ సమ్మరంగా జరిగింది.

అస్సాం రాష్ట్రంలో 50 నుంచి 55 శాతం ఓట్లు పోలయ్యాయని అంచనా. ఇతర రాష్ట్రాలలో పోలింగ్ బాగానే ఉన్నది. గ్రామీణ ప్రాంతాలవారు పట్టణ ప్రాంతాల ఓటర్లకన్నా ఏమాత్రం తక్కువ ఉత్సాహాన్ని చూపలేదు.

తొలిఅధికార అంచనాలనుబట్టి ఉత్తర ప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాలలో 60 నుంచి 70 శాతంఓట్లు పోలయినాయి. కాన్పూర్ జిల్లా గ్రామీణ ప్రాంతంలో 75 శాతంవరకు ఓట్లు పోలయ్యాయి. నాల్గవ జనరల్ ఎన్నికలలో మూడవరోజు పోలింగ్‌నేడు సమాప్తమైంది.

అస్సాంలోని సాయిఖేత్రి అసెంబ్లీ నియోజక వర్గంలోని ఒక కేంద్రంలో నేడు మధ్యాహ్నం 2.30 నిముషాలకు పాపుగుంట పాటు పోలింగ్ కాత్కాలికంగా ఆపబడింది. ఈ స్థానం పెద్దాల్లు తెగకు రిజర్వుచేయబడింది. దాదాపు 350మంది తమ ఓట్లు చేయడానికి పోలింగ్ బూత్ లోనికి దూరబడ్డారట.

అస్సాం రాష్ట్రరాజధాని అయిన షిల్లాంగ్‌లో ఖాసీతెగకు చెందిన స్త్రీలు, పురుషులు పోలింగ్ బూత్‌లకు అధిక సంఖ్యలో వచ్చి ఓట్లు వేశారు. షిల్లాంగ్ ఓటర్లలో 60శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పర్వత జిల్లాలలో గిరిజనులు పోలింగ్‌లో ఎక్కువ ఆసక్తి చూపారు.

బీహార్‌లో

ముజఫర్‌పూర్ జిల్లాలోని వైశాలి నియోజకవర్గంలోని హాజీపూర్, మొదలైన పోలింగ్ బూత్‌లవద్ద కాంగ్రెస్ జన తంత్రపక్షాల అనుయాయులు ఘర్షణ పడడంవల్ల కొద్దిసేపు పోలింగ్ ఆగిపోయింది. జిల్లా మేజిస్ట్రేటు ముజఫర్‌పూర్ పోలీస్ సూపరింటెండెంట్, వైశాలికి వెళ్ళారు. పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. ఈ ఘర్షణలలో 10 మంది గాయపడ్డారని వార్త. పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

టీహార్‌లో దార్భ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పోలింగ్ బూత్‌లో ప్రవేశించి ఒక దుండగుడు రెండు ఖాళీ బ్యాలెట్ పెట్టెలను అపహరించుకొని వెళ్ళాడు. ఫుల్వారా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్. ఎస్. పి. అభ్యర్థి శ్రీ డి. ఎల్. మదన్ లాల్ ఆయన ప్రత్యర్థి వర్గంవారు దుష్టపన్నాగాలవల్ల గాయపడినారు. మాంటిర్ నియోజకవర్గంలో కొన్ని స్వల్పఘర్షణలు జరిగాయి.

మధ్యప్రదేశ్‌లో

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా కాటంగిలో పోలింగ్ సమ్మరంగా జరిగింది. బంబాలా జిల్లాలోని అసర్‌వారా నియోజకవర్గంలో అతి అక్కువగా పోలింగ్ జరిగింది.

మధ్యప్రదేశ్‌లో రాయ్‌పుర్, సాహోలలో తప్ప పోలింగ్ అంతటా ప్రశాంతంగా క్రమబద్ధంగా జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో స్వల్ప సంఘటనలు కొన్ని జరిగాయి.

పామర్రులో కాంగ్రెసు కార్యకర్తలపై దాడి

ఇండిపెండెంట్ అభ్యర్థి అనుయాయుల దుశ్చర్య

కాకినాడ, ఫిబ్రవరి 17— పామర్రు నియోజకవర్గంలోని కోటగ్రామంలో 18 వ తేదీరాత్రి ఇండిపెండెంటు అభ్యర్థి సంగీతం వెంకటరెడ్డి అనుయాయులు, కాంగ్రెసు అభ్యర్థి, మాజీ మంత్రి అయిన ఎన్.టి.పి. పట్టాభి రామారావు అనుయాయులను కర్రలతో కొట్టినట్టు ఆరోపించబడింది.

ఇండిపెండెంటెంట్ అభ్యర్థి అనుయాయులు కాంగ్రెసు ఇండాను ధ్వంసం చేస్తుండగా ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తున్నది. ద్రాక్షారామ పోలీసులు ఆయుధాలు స్వాధీనం చేసుకొన్నారు.

కడపలో 144 సెక్షన్ అమలు

కాంగ్రెస్, స్వతంత్రపార్టీ అనుయాయుల ఘర్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 — ఈనెల 21వ పోలింగ్‌జరుగనున్న ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో 144 వ సెక్షన్ అమలులోనికి తెచ్చారు. నేటి ఉదయం ఈ పట్టణంలో కాంగ్రెస్, స్వతంత్రపార్టీ అనుయాయులు ఘర్షణ పడ్డారు. స్వతంత్రపార్టీ అభ్యర్థికి బాగా గాయాలు తగిలాయి.

రాత్రి తొమ్మిది గంటల వరకు పోలింగ్

భోపాల్, ఫిబ్రవరి 17— ఝబువా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన లక్ష్మీపూర్ పోలింగ్ కేంద్రాలకు నిన్న మధ్యాహ్నం సమయంలో ఓటర్లు విపరీతంగా వచ్చినందున రాత్రి తొమ్మిది గంటలవరకు పోలింగ్ కొనసాగింది.

బుల్లెట్లు నిప్పంటించుకొన్న అరస అలుల మృతి

మద్రాసు స్టాన్లి ఆసుపత్రిలో

మద్రాసు, ఫిబ్రవరి 17— పెరంబూరు పోలింగ్ కేంద్రంలో ఎవరి పేరో పెట్టబడిన ఓటు వేయబోయిన నేరానికి అరెస్టయి, అనంతరం జామీనుమీద విడుదలయిన జయలక్ష్మి (వయస్సు పదినిండేసర్ల) స్టాన్లి ఆసుపత్రిలో నేటి ఉదయం గాయాలపాలై మరణించింది.

నిన్న ఈమె తన బట్టలకు నిప్పంటించుకొన్నదని, చికిత్స నిమిత్తం ఈమె స్టాన్లి ఆసుపత్రిలో చేర్చబడినదని పోలీసులు చెప్పారు.

తండిపూర్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించే ఒప్పందం పై ఫిబ్రవరి 14 వ తేదీన సంతకాలు జరిగినట్టు న్యూఢిల్లీ వార్త.

నగరంలో బుధవారంనాడు జరిగిన పోలింగ్‌లో ఎవరి పేర్లో పెట్టబడిన ఓట్లు వేసిన నేరానికి అరెస్టయి, అనంతరం జామీనుమీద విడుదలయిన అయలక్ష్మి శ్రీలలోను జయలక్ష్మి ఒకరే.

అసకాపల్లి మునిసిపాలిటి

ప్రకటన

1967-68 సంవత్సరం ఈ దిగువ సూచించిన ప్రకారం మునిసిపల్ మార్కెట్లు మరియు కమిటీలలో ఫీజు వసూలుచేసుకొను హక్కు మరియు మార్కెట్లు వేలంతో దుకాణాలు పెట్టుకొను హక్కులు బహిరంగముగా మునిసిపల్ ఆఫీసు వద్ద వి. 67-67 పనివారాలు మధ్యాహ్నం గం॥ 3 లకు మరియు అవసరమైన సందర్భములో మరియు శ్రీ సెక్రటరీగారిచే వేలము చేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు ఆమోదయోగ్యమైన మరియు శేలపు డబ్బుగాని అయిదవేలకు అ పై దినమున వేలము చేయబడును వారు రాసి ఒప్పిన చెల్లించి పొందవచ్చును.

నెం.	వివరము	పాటశాలము	వసూలు
1.	జనరలు ఏరియా మార్కెట్లు ఉపయోగమునకు ఫీజు వసూలుచేసుకొను హక్కు.	1967-68	3000.00
2.	కూరకాయలు, హోల్‌సేల్, చిల్లర మార్కెట్లు, ఉపయోగమునకు ఫీజు వసూలుచేసుకొను హక్కు.	"	1000.00
3.	చేపలు, మాంసము, మార్కెట్లు ఉపయోగమునకు ఫీజు వసూలుచేసుకొను హక్కు.	"	1000.00
4.	కమేలాలు ఉపయోగమునకు

పాలకొల్లు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన పనికి పాలకొల్లు మునిసిపాలిటీ కార్యదర్శి మరియు ప్రత్యేకాధికారిచేగాని లేదా వారి అధికారము పొందిన వ్యక్తిచేగాని, 28-2-1967 సా॥ 4 గం॥ల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడి, హాజరయిన టెండరుదారుల సమక్షమున అదే తేదీన సా॥ 4-30 గం॥లకు తెరవబడును.

మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసును దీ పనిచేయు వేళలలో సా॥ 3 గంటలకు 28-2-1967 తేదీ సా॥ 4-30 గం॥ లోగా రు 2/- లు చల్లించి టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. యమ్. యమ్ కె. గ్రేడ్, మల్టీపర్పస్ హైయ్యర్ సెకండరీ స్కూలు పైన్సు లేబరేటరీ వద్ద గ్యాసు స్టోవు గ్యాసు మరియు వాటర్ పైపు ఫిట్టింగులు మరియు గ్యాసు టాప్‌లు వగైరా ఫిక్సు చేయుట.

ఎస్టిమేటు రూ 2,700/-
ధరావతు రూ. 135/-

(సం) కె. సత్యనారాయణ,
14-2-67.
మునిసిపల్ ఇంజనీరు అండ్ కార్యదర్శి
అండ్ ప్రత్యేకాధికారి ఇన్‌ఛార్జి.

ద్రాక్షారామ పంచాయతీ

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన వస్తువుల సరఫరాకు క్రింద సంతకందారుకు 28-2-67 ఉదయం 11 గంటలలోగా చేరునట్లు టెండర్లు కోరబడుచున్నవి. ప్రతిపట్టున ఎదుట నుదహరించిన వస్తువు డిపాజిట్టులోనుగా టెండర్లు పంపింపవలయును. ఆఫీసు పనిచేయు దినములలో, పనిచేయు వేళలలో దరఖాస్తులపై షెడ్యూళ్లు పొందవచ్చును.

టెండర్ డిపాజిట్టు

1. స్టేషనరీ వస్తువులు 1967-68 సంవత్సరానకు సరఫరాచేయుట రు. 50/-
2. టైటింగు వస్తువులు 1967-68 సంవత్సరానకు సరఫరాచేయుట రు. 50/-
3. సిమెంటు పెయింటింగు తయారుచేయుటకుచే అమెరికాదిన సిమెంటు డస్టు సరఫరా చేయుట రు. 50/-
4. 5 హెచ్. పి. ఎలక్ట్రిక్ మోటారు సరఫరా చేయుట రు. 25/-
5. వార్డర్ అర్టికల్స్ 1967-68 సంవత్సరానకు సరఫరా చేయుట రు. 100/-
6. ఎన్. ఎస్. డ్రయిర్లు సరఫరా చేయుట రు. 50/-
7. ప్రింటింగ్ మరియు బైండింగుకు టెండరు రు. 25/-
8. స్ట్రీట్ సంబరింగ్ పేట్సు సరఫరా చేయుట రు. 50/-

(సం) ఎస్ జగన్నాథరావు,
ప్రత్యేకాధికారి.

వర్గీకృత ప్రకటనలు

విద్య

పోస్టుద్వారా హోమియోపతి నేర్పబడును అత్యున్నతమైన M. D. H. డిప్లొమా ఇవ్వబడును. శ్రేష్ఠమైన వృత్తి, ఉచిత ప్రాస్పెక్టస్ కోసం దేశంలోకెల్లా పెద్దకాలేజి అయిన ప్రీమియర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి 1222. వెస్టర్ 22-B, వండిపూర్‌కు దరఖాస్తు పెట్టండి

నారసింహ లేహ్యము

మేహము, నిక్కాక, నిస్సత్తువలను హరించి రక్తవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బీ రు. 4-50 రోజా పుష్ప లేహ్యం - అజీర్ణమును, మలబద్ధమును హరించి వక్కగా కాల విరోచనమగును. 15, తు. రు. 1-75. పి. పి. ఏ. అండ్ కో, పెరిదేవి, నెల్లూరు జిల్లా.

వేలం నోటీసు

పెద్దాపురం మున్సిపాలిటీ

1967-68 సంవత్సరానకు పెద్దాపురం మున్సిపాలిటీయొక్క రోజువారీ, వారపుమార్కట్టు, మేకల కసేళా వగైరా లీజుల ఫీజు వసూలు చేసుకొను హక్కు, మరియు తదితర లీజుల హక్కులు 16-3-67 తేదీ సాయంకాలం గం॥ 3-00 నుండి పెద్దాపురం మున్సిపలు శెక్రటరీవారు, లేదా వారిచే అధికారము పొందినవారిచేగాని మున్సిపలు ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును. లీజు షరతులు, వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

(సం) ఎస్ వి. అప్పారావు,
సెక్రటరీ అండ్ సెషలు ఆఫీసరు
పెద్దాపురం, ది 16-2-67.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లాపరిషత్‌కు కావలసిన స్టేషనరీ సామానులకు సీలువేసిన టెండర్లు సెక్రటరీగారిచే ది. 27-2-1967 వ తేదీ సాయంత్రము 4-00 ల వరకు స్వీకరింపబడును. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు సెక్రటరీగారిచే తెరవబడును. టెండరు షరతులు రు. 1 లు చెల్లించినవారికి దరఖాస్తు పై ఆఫీసు పని చేయు కాలములందు యివ్వబడును. టెండరు తోపాటు రు. 50 లు ధరావత్తు జిల్లాపరిషత్ ఫండ్సుకు చెల్లించి, చలానాను దాఖలుచేయవలయును.

(సం) జి. వి. రెడ్డెయ్య,
కార్యదర్శి, జిల్లాపరిషత్ ఆఫీసు,
గుంటూరు, తే. 16-2-67

"చైనా-రష్యా సరిహద్దులో యుద్ధానికి సన్నద్ధంకావాలి"

తమ సేనలకు పీకింగ్‌నాయకుల ఆదేశం

పీకింగ్, ఫిబ్రవరి 18—

చైనా - రష్యా సరిహద్దులో పోరాటానికి సన్నద్ధంకావాలని తమ సేనలను చైనీస్ కమ్యూనిస్టు నాయకులు ఆదేశించినట్టు వార్తలు అందుతున్నాయి.

సోవియట్ రిజర్వుడ్ "కిష్టింపు" చర్యలను ఎదుర్కొనడానికి కాయుమ పరాలు సిద్ధంగా వుండాలని చైనా దున్నత సైనికాధికారులు ఆదేశించినట్టు తెలుస్తున్నది.

పోలే చైనా, రష్యాల మధ్య సంబంధాలు ఇంకా దెబ్బలనే స్థితిలో ఉన్నవని, బహుశా ఆ సంబంధాలు పూర్తిగా తెగిపోవచ్చునని చైనా విదేశాంగ మంత్రి చెన్-యీ పేర్కొన్నాడట.

షినాన్, షాంఘాయిలలో ఈ నెల 15వ తేదీన విద్యార్థుల మధ్య ఈ ప్రకటన జరిగినట్టు రెడ్ గార్డ్ ఇన్‌డిపెండెంట్ రెడ్ గార్డులకు చెందిన పత్రిక పేర్కొన్నది.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘంలోని మిలిటరీ కమిషన్ ఉపాధ్యక్షుడు పెంగ్‌దెహువాయ్ దళాలను ఆదేశించినట్టు ఇది తెలిపింది.

కాగా సోవియట్ సరిహద్దున గల సింకియాంగ్ రాష్ట్రంలో పాలు చేపడు రాజకీయ కార్యకలాపాలలో జోక్యం చేసుకొనరాదని పీకింగ్ ఆదేశించడంద్వారా అక్కడి సాంస్కృతిక విప్లవాన్ని ప్రజలు నిర్వహించుకుంటా నిరోధించినట్టు ఒక పోస్టరు తెలుపుతున్నది.

అక్కడ ఈ విప్లవాన్ని చైనీయులే నిర్వహిస్తారన్నమాట.

చైనా సేనలకు మావో ఆదేశం

టోక్యో, ఫిబ్రవరి 18 — సోవియట్ యూనియన్‌లో సరిహద్దుల ప్రాంతాలలో పోరాటానికి సన్నాహాలు చేయవలసిందిగా చైనా సేనలను కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావో ఆదేశించినట్టు పీకింగ్‌లోని ఒక వాల్ పోస్టరు తెలుపుతున్నది

పొలిట్ బ్యూరో సభ్యుడు యావో చిన్-ఇంగ్ ద్వారా మావో జనవరి 27వ తేదీన ఈ ఆదేశం జారీచేసినట్టు పోస్టరు తెలుపుతున్నదని జపాన్ దినపత్రిక "నిహాన్ కే జైషింబన్" పీకింగ్ విలేకరి వ్రాస్తున్నాడు.

చిక్కు పరిస్థితులను ఎదుర్కొంటున్న సైనిక ప్రాంతాలలో సాంస్కృతిక విప్లవాన్ని వాయిదా వేయాలని కూడా మావో సూచించాడట.

చైనాపై ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, ఫిబ్రవరి 18— చైనాపై ప్రావ్దా పత్రిక వ్రాసిన సంపాదకీయాన్ని నిన్న సోవియట్ యూనియన్‌లోని పెద్ద వార్తా పత్రికలన్నీ పునర్ముద్రించాయి.

ప్రావ్దా తన సంపాదకీయంలో పెక్కు రోజులుగా చైనా, రష్యాల మధ్య సంబంధాలు క్షీణించడాన్ని గురించి వివరిస్తూ, ఈ సంబంధాలను పూర్తిగా తెంచివేయడానికై కొత్తగా కవ్వింపు చర్యలను సాగించడానికి మావో యత్నిస్తున్నాడని తెలిపింది.

టిబెట్‌లో సంఘటనలు

టోక్యో, ఫిబ్రవరి 18— టిబెట్‌లో ఇటీవల మావో అనుకూలురకు, వ్యతిరేకులకు మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగినవని, ఈ సంఘర్షణలలో ఒకే ప్రాంతంలో నూరుమంది మరణించారని జపాన్ పత్రిక షింబన్ తెలిపింది.

విద్యార్థులకు పీకింగ్ రేడియో హితవు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 18— సాంస్కృతిక విప్లవం కారణంగా గత ఆరు మాసాలుగా స్కూళ్ళను వెళ్ళడం మానివేసిన విద్యార్థులంతా తిరిగి స్కూళ్ళకు హాజరుకావాలని పీకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

స్కూళ్ళలో వుండే విద్యార్థులు పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తున్న స్కూలు అధికారుల నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని, పాత విద్యావిధానాన్ని నిర్మూలించాలని ఈ రేడియో విద్యార్థులకు హితబోధ చేసింది.

పీకింగ్‌లోని చర్చిలు రెడ్‌గార్డుల కైవసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— పీకింగ్‌లోని క్రిస్టియన్ చర్చిలను రెడ్‌గార్డులు గత సంవత్సరం అగస్టు 23 వ తేదీన వశపరచుకున్నారు.

కళాఖండాలు ధ్వంసం చేయవద్దని ఉత్తర్వు

టోక్యో, ఫిబ్రవరి 18 — చైనాలోని పాత పుస్తకాలు, కళాఖండాల వంటివాటిని ధ్వంసంచేసే కార్యక్రమాన్ని అవసరంలేదిగా మావో అనుచరులు విప్లవకారులను ఆదేశించినట్టు జపాన్‌కు చెందిన "జిజీ" వార్తాసంస్థ తెలుపుతున్నది.

రెడ్ ఆర్మీ చర్య

టోక్యో, ఫిబ్రవరి 18— టిబెట్ నుంచి మంచూరియా వరకు అన్ని చైనా ప్రాంతాలలోను రెడ్ ఆర్మీ మావో అనుకూల శక్తులను ప్రతిఘటిస్తున్నదని పీకింగ్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

మంచూరియా-దైరెన్ పోర్టు, ఆర్థర్ ప్రాంతాలలో కూడా మావోను వ్యతిరేకించే వారికి రెడ్ ఆర్మీ తోడ్పడుతున్నట్టు తెలుస్తున్నది.

టిబెట్, ఇన్నర్ మంగోలియాలలో సైనికులు పరిపాలన, భద్రత కారణాల దృష్ట్యా ఓటు చేశారు.

యు. పి లోని మీరట్ నగరంలో ముస్లిం స్త్రీలు బురఖాలలో వచ్చి వోటు చేస్తున్నారు

ఒక్కరోజులో నూరుమంది వియత్నాంగ్ గెరిల్లాల వధ

దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 18—

నిన్న క్వాంగ్‌గై పట్టణం సమీపంలో జరిగిన సంఘర్షణలో దక్షిణ వియత్నాం దళాలు సూరుమంది వియత్నాంగ్‌లను వధించినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ పోరాటంలో దక్షిణవియత్నాం దళాలకు తోడుగా అమెరికా, దక్షిణ కొరియా సేనలుకూడా పాల్గొన్నవి.

మూడు రోజులక్రితం ఇదే ప్రాంతంలో దక్షిణకొరియా దళాలు 243మంది వియత్నాంగ్‌లను వధించాయి

కాగా వియత్నాంగ్ గెరిల్లాలు లోగడ కంటె హెచ్చు సంఖ్యలో ఇప్పుడు ఉద్యమంనుంచి తప్పుకుంటున్నారని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

జనవరి ఒకటవ తేదీ నుంచి ఫిబ్రవరి 11 వ తేదీ వరకు 465 మంది యుద్ధరంగం నుంచి తప్పుకొన్నట్టు ఆయన తెలిపాడు.

అమెరికా చర్య : రాబర్ట్ కెనడీ వ్యతిరేకత

వాషింగ్టన్, ఫిబ్రవరి 18— ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు దాడిచేస్తే తన వ్యతిరేకతను సెనెటర్ రాబర్టు కెనెడీ మరి రెండు వారాలలో సెనెట్ ప్రసంగంలో ప్రకటించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెలిపారు.

రాబర్ట్ కెనెడీ స్వర్గీయ కెనెడీ సోదరుడు. సెనెట్ సమావేశంలో తానిలా తన వ్యతిరేకతను వెల్లడించినట్టు ఆయన పరిపాలనాధికారులకు తెలిపాడు.

ఈ చర్యవల్ల ప్రెసిడెంట్ జాన్సన్‌కు రాబర్ట్ కెనెడీకి మధ్య విభేదాలు మరింత పెరగగలవు.

జాన్సన్‌కు రాజకీయ ప్రత్యర్థి అయిన రాబర్ట్ కెనెడీ ఇ తవరకు ఆగ్నేయాసియాలో అమెరికా విధానాలను కొంత సున్నితంగానే విమర్శిస్తూ వచ్చారు.

అయితే ఉత్తరవియత్నాంపై అమెరికా తిరిగి బాంబులదాడిని ప్రారంభించినందుకు తాను విచారిస్తున్నానని గత సోమవారంనాడు ఆయన ఖచ్చితంగానే అన్నాడు.

దక్షిణ వియత్నాంలోని తన దళాలకు సరవరాలు చేరవేయడానికై యుద్ధ విరమణ కాలాన్ని ఉత్తర వియత్నాం వినియోగించుకున్నందున అమెరికా తిరిగి బాంబులదాడిని ప్రారంభిచవలసి వచ్చినట్టు జాన్సన్ చేసిన ప్రకటనలో రాబర్టు కెనెడీ ఏకీభవించలేదని ఇక్కడి వర్గాల వారన్నారు.

హానోయ్ వైఖరి

లండన్, ఫిబ్రవరి 18— వియత్నాం సమస్యపై శాంతి చర్చలకు హానోయ్ కొత్త మార్గాన్ని అవలంబించినట్టు ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారని బ్రిటిష్ కమ్యూనిస్టు వార్తా పత్రిక మార్నింగ్ స్టార్ నేడు పేర్కొన్నది.

ఉత్తర వియత్నాంపై బాంబుల దాడిని అమెరికా విరమిస్తే చర్చలు ప్రారంభం కావచ్చునని ఆ ప్రతినిధి ధ్రువపరచినట్టు హానోయ్‌నుంచి వచ్చిన వార్తను ఈ పత్రిక ప్రచురించింది.

ఇది కొత్త విధానం కాదని, చర్చలు ప్రారంభంకావడానికి కొత్తమార్గంమాత్రమే నని ఆ ప్రతినిధి అన్నాడట.

విల్సన్‌పై హానోయ్ విమర్శ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 18 — వియత్నాంలో శాంతి సాధన సమస్య హానోయ్ చేతులలో వున్నదని బ్రిటిషు ప్రధానివిల్సన్ చేసిన ప్రకటనను ఉత్తరవియత్నాం ఖండించింది.

విల్సన్ చేసిన ఈ ప్రకటన "సిగ్గుచేటు విషయమ"ని హానోయ్‌కి చెంద "నాన్‌దన్" పత్రిక పేర్కొనట్టు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలిపింది.

ఇండియా అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— వియత్నాంలో నూతన సంవత్సర సందర్భంగా జరిగిన యుద్ధ విరమణ కొనసాగితే హానోయ్ అందుకు తగినట్టు వ్యవహరించవుంటేదని ఇండియా భావిస్తున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు నిన్న తెలిపారు.

విల్సన్-కోసిగిన్ చర్చలపై హానోయ్ వైఖరి

టోక్యో, ఫిబ్రవరి 18— రష్యా ప్రధాని కోసిగిన్‌తో జరిపిన చర్చలలో బ్రిటిషు ప్రధాని విల్సన్ సాగించిన శాంతి సంభాషణలను ఉత్తర వియత్నాం నిన్న విమర్శించింది.

అయితే ఆ చర్చలలో కోసిగిన్ పాత్రను గురించి అది ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

దీనినిబట్టి మాస్కో శాంతి కృషిని కొనసాగించడాన్ని హానోయ్ పరోక్షంగా అనుసరిస్తునట్టు భావించవలసి వస్తున్నది.

గంగానదిలో బోటు ప్రమాదం

25 మంది స్త్రీలు, పిల్లల మృతి

వారణాసి, ఫిబ్రవరి 18— మిర్జాపూర్‌కు అవల నాలుగుమైళ్ళ దూరంలో కంపెనీ ఘాట్ వద్ద గంగానదిలో 40 మంది ప్రయాణిస్తున్న ఒక బోటు ప్రమాదానికి లోనయి కొంతమంది పిల్లలతోసహా 25 మంది స్త్రీలు మరణించారు.

ఉత్తరవాహిని సంత సందర్భంలో ఈ ప్రయాణీకులు అవతి ఒడ్డుకు పోవుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ బోటులో ఒకే పురుషుడున్నాడని, 15 మంది స్త్రీలు పిల్లలను నదిలో ప్రయాణిస్తున్న మరొక బోటు కాపాడిందని తెలుస్తున్నది. ఎక్కువ జనాన్ని ఎక్కించుకోవడం ఈ ప్రమాదానికి కారణమని చెప్పబడుతున్నది.

మైసూరు ప్రభుత్వం మాజీ సైనికులు పునరావాసం నిమిత్తం గవర్నర్ అధ్యక్షత తన ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్టు బంగుళూరు వార్త.

బీహార్ ముఖ్యమంత్రి సహాయ్ సోదరుని ఇంటిపై రాళ్లవర్షం

పోలింగ్ సందర్భంగా అస్సాం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోకూడా పెక్కుచోట్ల సంఘర్షణలు

పాట్నా, ఫిబ్రవరి 18—

బీహారురాష్ట్రంలో 79 అసెంబ్లీ, 4 లోకసభ నియోజక వర్గాలకు నిన్న పోలింగ్ జరిగిన సందర్భంగా పెక్కుచోట్ల సంఘర్షణలు జరిగాయి ఫలితంగా ముజఫర్‌పూర్ జిల్లా వైశాలి నియోజక వర్గాలలోని రెండు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రద్దుచేయబడినట్టు ఇక్కడకు అందిన అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది.

భాగల్పూర్ నియోజకవర్గంలోని మిరాజంహాత్ కేంద్రం వద్దను దర్భాంగా టౌన్ హాలు బన్సిధర్ స్కూల్, బుధాంకలీపూర్ పారిశ్రామిక పాఠశాల పోలింగ్ కేంద్రాలలోను. దర్భాంగా నియోజకవర్గంలోనుకూడా సంఘర్షణలు జరిగినట్టు వార్తలు అందాయి.

వైశాలి నియోజకవర్గంలోని మరొక పోలింగ్ కేంద్రంలో కూడా పోలింగ్ రద్దు చేయబడినట్టు తెలియవచ్చింది. అయితే ఇంకా వివరాలు అందలేవు.

ముజఫర్‌పూర్ పట్టణ నియోజకవర్గంలో పరదా స్త్రీల గుర్తింపు విషయంలో ఏర్పడిన వాదోపవాదాలు సంఘర్షణకు దారితీశాయి. ఈ సంఘటన తద్వారా పోలింగ్ కేంద్రం వద్ద జరిగింది. అయితే పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

జనసంఘం, కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులమధ్య కొట్లాట

ముజఫర్‌పూర్‌లో నిహార్వాడీ హైస్కూలు పోలింగ్ కేంద్రం సమీపంలో జనసంఘం పార్టీని బలపరుస్తున్నవారికి, కమ్యూనిస్టు పార్టీని బలపరుస్తున్న వారికి సంఘర్షణ జరిగింది.

ఈ సంఘర్షణలో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

ఈ సందర్భంగా ఇద్దరువ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు, సంఘర్షణ పిదప పోలింగ్ యథాప్రకారం కొనసాగింది.

ముజఫర్‌పూర్ పట్టణంలోని లంగట్ సింగ్ కాలేజి పోలింగ్ కేంద్రం సమీపంలో జరిగిన మరొక సంఘర్షణలో ఒకవ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

మాంఘీర్‌లో ఓటర్లపై దాడి

మాంఘీర్ నియోజక వర్గంలోని జామీందేశీ గ్రామంలో కొందరు ఓటర్లపై ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలు దాడి చేయగా ఇద్దరు గాయపడ్డారు, తామెవరికి ఓటు వేస్తున్నారో చెప్పడానికి ఓటర్లు నిరాకరించగా ఆ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం జరిపినట్టు తెలియ వచ్చింది.

మాంఘీర్ పట్టణంలోని పన్నెండు పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా వున్నట్టు మాంఘీర్ జిల్లా మేజిస్ట్రేట్ పత్రికల వారికి తెలియజేశారు. రెండు పోలింగ్ కేంద్రాల వద్ద ఇరు పార్టీలకు చెందిన వ్యక్తుల మధ్య తీవ్రంగా రాళ్ళ యుద్ధం జరిగినదని, సకాలంలో పోలీసులు రావంతో పరిస్థితి అదుపులోకి వచ్చినదని తెలియజేశారు.

పోలింగ్ స్టేషన్‌పై 200 మంది దాడి

పాట్నా జిల్లాలోని బార్‌సబ్ డివిజనల్ పరిధిలోని వాలిపూర్ ప్రాంతంలో ఒక పోలింగు కేంద్రం 200 మంది వ్యక్తులు దాడి జరిపి, బ్యాలెట్ పెట్టెలను ఎత్తుకొని పోవడానికి యత్నించాడు. పోలింగ్ నడుగుతున్న పిదప ఈ సంఘటన జరిగింది బ్యాలెట్ పెట్టెలను ఎత్తుకొని పోతున్న గుంపును పోలీసులు అటకాయించి బ్యాలెట్ పెట్టెలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఒక వ్యక్తి మాత్రం భారీగావున్న బ్యాలెట్ పెట్టెను ఎత్తుకుని పారిపోయాడు.

ముఖ్యమంత్రి శ్రీ సహాయ్ సోదరుని నివాస గృహంపై రాళ్ళ వర్షం

సుమారు వేయిమంది ప్రజలు పెద్దగా నినాదాలుచేస్తూ నిన్న ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ సోదరుడు పాట్నా మునిసిపల్ కార్పొరేషన్ మాజీ మేయరు డాక్టరు దామోదర ప్రసాద్ ఇంటిపై రాళ్ళ వర్షం కురిపించారు.

ఈ గుంపులో అధిక భాగం విద్యార్థులని తెలియ వచ్చింది.

జన క్రాంతి దళ్ నాయకుడు శ్రీ మహిమాయ ప్రసాద్ నిన్నాను ఈ 200 మంది విద్యార్థులు బలపరుస్తున్నారని అధికారవర్గాల నుంచి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

పాట్నా కాలేజి సమీపంలో ఈ విద్యార్థులు మొదట రాళ్ళు రువ్వారని, తరువాత శ్రీ దామోదర్ ప్రసాద్ ఇంటి దగ్గరకు వచ్చారని తెలుస్తున్నది.

దారియర్ అసెంబ్లీ నియోజక వర్గంలో నాలుగు చోట్ల సంఘర్షణలు జరిగాయి సంయుక్త సోషలిస్టు పార్టీ పోలింగ్ ఏజంటు మరి కొందరు శ్రీ ఓటర్లలో సహా పెక్కుమందికి ఈ సంఘర్షణలో గాయాలు తగిలాయి.

భాగల్పూరులో జనసంఘం కార్యకర్తకు కత్తిపోటు

భాగల్పూరు నియోజక వర్గంలో జరిగిన సంఘర్షణలో ఒక జనసంఘం కార్యకర్తను కత్తితోపొడిచారు మిరహట్ మొహల్లాలోని ఒక పార్టీ వ్యక్తిని ఇంటిని తగులబెట్టారు.

అస్సాంలో

రాష్ట్రంలో నిన్న పోలింగ్ సందర్భంగా పెక్కుచోట్ల సంఘర్షణలుజరిగినట్టు వార్తలు అందాయి.

లఖిమ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పత్తదేన్ జిల్లాలో పోలింగ్ స్టేషన్‌లోని ఓటర్లు అధిక సంఖ్యలో నెట్టుకొని వచ్చిన

(మిగతా 4 వ కాలంలో)

రెండవ ఘట్టం పోలింగ్

(1వ పేజీ తరువాయి)

సయ్యా పోటీ చేస్తున్నారు.

పోలింగ్ చురుకుగా కొనసాగుతున్నది.

బందరు పార్లమెంటరీ నియోజకవర్గం

బందరు పార్లమెంటరీ నియోజకవర్గంలో ఈ జిల్లాకు చెందిన బందరు, అవనిగడ్డ, నిడుమోలు అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి. మరి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు గుంటూరు జిల్లాకు చెందిన కూచినపూడి, రేపల్లె, వేమూరు, దుగ్గిరాల,

వీటిలో నిడుమోలు, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించినంత వరకు పోలింగ్ చురుకుగా కొనసాగుతున్నది.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మోటూరి హనుమంతరావు మధ్య ప్రధానంగా పోటీ వున్నట్టు తెలుస్తున్నది.

నిడుమోలు, అవనిగడ్డ నియోజక వర్గాలలో శ్రీ అంకినీడు ప్రసాద్‌కే అత్యధిక శాతం ఓట్లు పోల్ అయినట్టు చెబుతున్నారు.

బందరు అసెంబ్లీ నియోజకవర్గంలో నేడు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

బందరులో ఉదయం ఎనిమిది గంటల నుంచే స్త్రీలు, పురుషులు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలలో నిలబడ్డారు.

నరసరావుపేటలో పోలింగ్ ప్రారంభం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్న నరసరావుపేట నియోజకవర్గంలో నేడు పోలింగ్ ప్రారంభమైనది.

నరసరావుపేటలో మొదటి పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనా తర్వాత పుంజుకున్నది.

సూటికి 40 నుంచి 50 వంతుల వరకు పోలై పుండవచ్చునని భావిస్తున్నారు.

గ్రామ ప్రాంతాలలో సూటికి 50 నుంచి నుంచి 60 వంతుల వరకు పోలి అయినట్టు తెలుస్తున్నది.

నరసరావుపేటలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం తన సతీమణితో కలసి వెళ్ళి ఓటు చేశారు.

ఈ నియోజకవర్గంలో ప్రచారానికై కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన సుమారు 25 వేల మందిలో ఎక్కడ చూచినా కోలాహలంగా వుంది.

రోగులు, అంధులు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

నరసరావుపేటలో 80 సంవత్సరాల అంధుడు ఓటు చేశాడు.

పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నది,

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికే హెచ్చు ఓట్లు పడినట్టు భావిస్తున్నారు,

ఇక ఇక్కడ లోకసభ నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మద్ది సుదర్శనంకు స్వతంత్ర కమ్యూనిస్టు అభ్యర్థులకు మధ్య పోటీ తీవ్రంగా వున్నట్టు తెలుస్తున్నది,

విశాఖపట్నం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18— విశాఖపట్నం లోకసభ, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమైనది.

ఉదయం పది గంటలవరకు పోలింగ్ మందకొడిగా సాగింది, పురుషులకంటె స్త్రీలు హెచ్చు సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖపట్నం ఒకటి, రెండు నియోజకవర్గాలలో నేటి మధ్యాహ్నంవరకు ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ ఎన్నికలలో విశాఖపట్నం అసెంబ్లీ స్థానానికి, పార్లమెంటు స్థానానికి కూడా పోటీ చేస్తున్నారు.

(8 వ కాలం తరువాయి)

కొట్లాడుకొనడంవల్ల ఆ పోలింగ్ కేంద్రంలో పోలింగ్‌ను నలభై నిమిషాలపాటు నిలిపివేశారు. పరిస్థితి తక్కబడగానే పోలింగ్‌ను ప్రారంభించారు.

ఉత్తరఖండి, బోగ్మారి నియోజకవర్గంలో ఇరు పార్టీ అభ్యర్థులకు చెందిన వలంటీర్లు ఒకరిపై నొకరు రాళ్లు రువ్విన సంఘటనలో పెక్కుమంది గాయపడినట్టు తెలియవచ్చింది.



"అరాచకవాదులను అందలం ఎక్కించడం తగదు"

స్థిరప్రభుత్వ స్థాపనకు తిరిగి కాంగ్రెసుకే అవకాశం కల్పించాలని ఓటర్లకు ఉద్బోధ

బ్రహ్మానందరెడ్డి, తోట రామస్వామి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, జగ్గయ్య ప్రభృతుల ప్రసంగాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఫిబ్రవరి 18— "ఏ కార్యక్రమాన్ని అయినా చేపట్టి సాధించగలిగేది కాంగ్రెసు ప్రభుత్వాలు మాత్రమే. సూటిదారంగాని, క్రాసు - బొంగరంగాని లేని వాటితో సమానులు ఇండిపెండెంటులు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన కాంగ్రెసు ఎన్నికల బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రారంభంలో సహకారశాఖమంత్రి శ్రీ తోట రామస్వామి కాంగ్రెసుసంస్థ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వరి పల్లి జోగిరాజుతో ఇండిపెండెంటు అభ్యర్థి పోటీచేస్తున్నట్టు అయనశెలియచేస్తూ అభివృద్ధి కెంతమంది ఏ దేశంలోను పార్టీలు మినహా వ్యక్తులు పోటీచేయలేని అన్నారు.

ఈ ప్రాంతం వెనుకబడిన ప్రదేశం అవడంవల్ల ఈ సంవత్సరం వంటలు దెబ్బతిన్నందున రేషనింగ్ ఇవ్వవలెనని, సుమారు అయిదు లక్షల రూపాయల ఖర్చుతో పూర్తికానున్న మడేరు నుంచి తిమ్మరాజు చెరువు కాలువ త్రవ్వించే పనికి ఉత్తర్వులు జారీచేయించవలెనని మంత్రి ముఖ్యమంత్రిని కోరారు.

మంత్రి శ్రీ రామస్వామి తమ ప్రసంగంలో ఏలేరు ప్రాజెక్టు పథకాన్ని వెంటనే పూర్తిచేయవలసిందిగా బ్రహ్మానందరెడ్డిని కోరారు. ఇందుకు గోదావరి బరాజ్‌వలె అభివృద్ధి పన్ను సమకూర్చవలసిందిగా ఏలేరు ప్రాంతం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జోగిరాజు ప్రత్తిపాడు తాలూకాలో సమితి అధ్యక్షునిగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి రామస్వామి వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, మంత్రి శ్రీ రామస్వామి చేసిన సూచనలు సమంజసం అయినవేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశయాలను తీర్చడం, ప్రజల కష్టాలలో పాలు పంచుకోవడం ప్రభుత్వం ధర్మమని అన్నారు. వంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో రెమిషన్‌లకు ఉత్తర్వులు జారీ చేస్తానని, తిమ్మరాజు చెరువు కాల్వ పనికి తమ అమోదాన్ని తెలియ చేస్తూ, వచ్చే సంవత్సరం లోపుగా పని పూర్తి చేయిస్తానని వాగ్దానం చేశారు. ఏలేరు ప్రాజెక్టు పథకానికి గోదావరి బరాజ్ మాదిరి ప్రజలు సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని త్వరగా ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ పథకానికి సుమారు రు. 150 లక్షల ఖర్చు కాగలదని అంటూ, ఇటువంటి భారీ పథకాలు వ్యక్తులు ఎంతవరకు సాధించగలరో పౌరులు గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. అభ్యర్థి శ్రీ జోగిరాజును మహత్తర కాంగ్రెసు సంస్థ ప్రతినిధిగా ఎన్నుకొని ఈప్రాంతాలలో అభివృద్ధి కావలసిన పనులు పూర్తి చేయించుకోవలసిందిగా ప్రజలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి విన్నవించారు.

శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, కాంగ్రెసు అసెంబ్లీ అభ్యర్థి శ్రీవరిపల్లి జోగిరాజు, పార్లమెంటు అభ్యర్థి శ్రీ మెసలికంటి తిరుమలరావు కూడా సభలో ప్రసంగించారు.

కిర్లంపూడిలో మంత్రి శ్రీ తోట రామస్వామి స్వగృహంలో ముఖ్యమంత్రి అల్పాహార విందును స్వీకరించారు.

పిఠాపురంలో ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, ఫిబ్రవరి 18— మొన్న పిఠాపురం కాంగ్రెసు కమిటి అధ్వర్యాన బ్రహ్మాండమైన పూరేగింపును జరిపారు. ఈ ఊరేగింపు పిఠాపురం, గొల్లప్రోలు, చేబ్రోలులమీదుగా సాగిపోయినది. సుమారు 32 గ్రామాలనుంచి 1,500 బళ్ళు, ట్రాక్టర్లు, జట్కాలతో కనుల పండువుగా సుమారు ఏడు మైళ్ళ పొడవున ఇది సాగినది. పిఠాపురం చరిత్రలో ఇంత గొప్ప ఊరేగింపు ఇంతకు ముందెన్నడు చూడలేదని అనేక మంది అన్నారు.

నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యాళ్ళ సూర్యనారాయణమూర్తి అందరి అభిమానాలను చూరగొనిన సామాన్య కాంగ్రెసు కార్యకర్త.

సుమారు పదివేల మంది ఊరేగింపులో పాల్గొన్నారు. శ్రీయుతులు జగన్నాథబాబు, దాసరి సుబ్బారావు, మానేపల్లి తమయ్య, తనికళ్ళ సత్యనారాయణమూర్తి, బారంశెట్టి మాణిక్యం, మర్రి సూర్యారావు, పాపారావు, పిఠాపురం దివాన్ కోకా శివనాథశాస్త్రి, బుర్రా సూర్యారావు, ముమ్మిడి కాశి, అద్దంకి నారాయణ, తొన్నకూటి తాతబ్బాయి, ఊట రామకృష్ణ, అల్లుమల్లు చక్రపాణి, అబ్దుల్ బాబాసాహెబ్, శ్రీయుతులు వెంకయ్యమ్మ, నూకాలమ్మ, పురప్రముఖులు ఊరేగింపుకి నాయకత్వంవహించారు.

డోర్నాల్‌లో ముఖ్యమంత్రి

డోర్నాల్, ఫిబ్రవరి 18— "అవకాశాన్ని సదుపయోగం చేసికొని, మీ సమస్యల భవిష్యత్తుకు మీరే పునాదులు నిర్మించుకోండి. అన్ని పరిస్థితులు సావధానంగా ఆలోచించి ఓటు వేయండి" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న డోర్నాల్‌లో జరిగిన కాంగ్రెసు ఎన్నికల మహాసభలో ఉద్బోధించారు. సభకు మార్కాపురం తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ రమణయ్య అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు పార్టీ చీలికలు ప్రజా విశ్వాసాన్ని పోగొట్టుకొన్నదని అన్నారు శ్రీ నాజర్‌బేగ్. 20 సంవత్సరాలుగా కమ్యూనిస్టుగా ఉండి ఇటీవలనే అయన కాంగ్రెసులో చేరారు.

నరసరావుపేట లోకసభ నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ మద్ది సుదర్శనం కూడ సభలో ఉపన్యసించారు. శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వందన సమర్పణం కావించారు.

తెనాలిలో శ్రీ గోపాలరెడ్డి

తెనాలి, ఫిబ్రవరి 18 — మన దేశాన్ని, అభ్యుదయాన్ని కాంక్షించే సుస్థిరమైనప్రభుత్వాన్ని ఏర్పరచుకోవలసిన అవసరం ఉన్నదని, కాంగ్రెసు శక్తిమంతమైన పార్టీ అని, సమస్యలను పరిష్కరించగలిగిన పార్టీ అని, కాంగ్రెసే మనకు శరణ్యమని పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ డిప్యూటి లీడర్ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి మొన్నరాత్రి ఇక్కడ జరిగిన పెద్ద ఎన్నికల సభకు అధ్యక్షత వహిస్తూ అభిభాషించారు.

శ్రీ అలపాటి వెంకట్రామయ్య మునిసిపల్ మార్కెట్టువద్ద జరిగిన ఈ సభ శ్రీ అత్తోట రత్నకవి జాతీయ గీతాలగానంతో ప్రారంభమైనది. శ్రీ మిక్కిలినేని భగవంతరావు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ స్వాగతం చెప్పారు.

డాక్టరు గోపాలరెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ వచ్చే పది, పదిహేనేండ్లలోను కొత్త దేశాన్ని చూడడానికి అవకాశం వున్నదని, ఆర్థిక విషయాలలో కూడా పెద్ద మార్పులు చూడబోతున్నామని చెప్పారు. స్వతంత్ర పార్టీ అభ్యర్థులను పోటీకి నిలపెట్టడానికి కూడా బలంలేని పార్టీ అని, ఇండిపెండెంటు అభ్యర్థి ఏమి చేయనున్నాడో ఎవరికీ తెలియదని, ఆయన రాజకీయ, ఆర్థిక సిద్ధాంతాలు తెలియవని, ఇండిపెండెంట్లను ఎన్నుడు ప్రోత్సాహ పరచవద్దని, వారు చేసేది ఏమీ ఉండదని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ ప్రసంగిస్తూ, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న మంత్రి కీర్తిశేషులు శ్రీ అలపాటి వెంకట్రామయ్య కూమార్తె శ్రీమతి ఇందిరను గెలిపించవలసినబాధ్యత అందరిపై వున్నదన్నారు. పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, పరిపాలనాదక్షులు, అనుభవజ్ఞులని, ఓటర్లను ఎటువంటి సందేహాలు లేకుండా కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి పద్విని యోగపర్చవలెనని కోరారు.

సీపీ నటులు, ఒంగోలు పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొంగర జగ్గయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ సంస్థ స్వరాజ్యాన్ని సాధించినదని, మతాల మధ్య సామరస్యాన్ని కుదిర్చి అల్ప సంఖ్యాకులకు రక్షణ కల్పించినదని, కాందిశీకులకు సౌకర్యాలు చేకూర్చినదని, ఎట్టి వ్యత్యాసం లేకుండా ప్రజాస్వామికాన్ని స్థాపించినదని పేర్కొన్నారు.

కాంగ్రెసు వల్ల దేశం ముందుకు పోతున్నదని, సాధించిన పురోభివృద్ధి సామాన్యమైనది కాదని. ఇంకా కృషి చేయవలెనని, దేశాన్ని అభివృద్ధి పరచవలెనని, అందుకు కాంగ్రెసు కృషిని హర్షించి, బలపరచవలెనని అంటూ కాంగ్రెసును బలపరచి దేశశ్రేయస్సుకు తోడ్పడవలసినదిగా శ్రీ జగ్గయ్య ఉద్బోధించారు.

"కార్యక్రమం, ఆశయాలు తాడూ, బొంగరంలేకుండా ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెల్పించమంటే ఎంతో విచిత్రంగా ఉంటుంది. సరదాకు నిలబడుతున్నవారిని గెలిపించకండి. ప్రజాప్రతినిధులుగా ఉండడానికి శ్రీ కొత్త రఘురామయ్య అన్ని విధాలా అర్హతగల వ్యక్తి. కాంగ్రెసు అభ్యర్థులకు అఖండవిజయం చేకూర్చండి." అని ఆయన అభ్యర్థించారు.

తెనాలి శాసనసభ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి డి. ఇందిర కూడ సభలో ఉపన్యసించిన పిదప పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మామిడి కోటేశ్వరరావు వందనసమర్పణచేశారు.

అంతకు ముందు కాంగ్రెసు ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి గొప్ప ఊరేగింపు జరిగినది. ఊరేగింపులో సుమారు మూడువందల కాదిబూనిన జోడెద్దులు, వివిధ మంగళ వాయిద్యాలు, లారీలు, జీపులు, వైజ్ఞానిక దళాలు పాల్గొన్నాయి.

విజయవాడ తూర్పులో ఇండిపెండెంటు ప్రచారం

విజయవాడ, ఫిబ్రవరి 18—విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సుంకర కనకారావు ఎన్నికల ప్రచారం 16 వ తేదీ సాయంత్రం, అటగుర్రం వాయిద్యాలతో, సుమారు అయిదు వందలమంది వలంటీరులు, కార్యకర్తలు కలిసి, పురవీధులలో ఊరేగారు. అభ్యర్థి శ్రీ సుంకర కనకారావు ఊరేగింపు ముందు నడుస్తూ, ప్రజలను ఓట్లు వేయవలసినదిగా కోరారు. అయన ఇప్పటికి పది వేల మంది ఓటర్లను కలిశారు. 16 ఎన్నికల కార్యాలయాలలో కార్యకర్తలు పనిచేస్తున్నారు.

దెందులూరులో రిపబ్లికన్

ఏలూరు, ఫిబ్రవరి 18— దెందులూరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి రాజ్య రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు శ్రీ వానే నాగేశ్వరరావు సుమారు ఇరవై అయిదు మంది సైకిల్‌దళం సభ్యులతో నియోజకవర్గం అంతటా తమ ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. అభ్యర్థిపై కిళ్ళదళంతో తాము కూడా సైకిల్‌పై తిరుగుతూ రిపబ్లికన్ పార్టీ ఎన్నికల ప్రణాళిక విధానాలను డాక్టరు అంబేద్కర్ జీవిత విశేషాలను ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తన అభ్యర్థులను ఎందుకు పోటీకి పెట్టినదో వివరిస్తూ విమర్శకుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ తమ యాత్ర సాగిస్తున్నారు.

పిఠాపురంలో ప్రజా పార్టీ

పిఠాపురం, ఫిబ్రవరి 18—పిఠాపురం నియోజకవర్గంప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ పేకేటి తమ్మిరాజు తరపున సుమారు అయిదు వందల రెండు ఎడ్ల బళ్ళతో, మూడు వేల మంది ప్రజాపార్టీ కార్యకర్తలతో మొన్న నియోజకవర్గపు గ్రామాలలో ఊరేగింపు జరిపారు.

యశోదాదేవిపై దౌర్జన్యం కేసు

ఏడుగురు అనుమానితుల అరెస్టు: జామీను మీద విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— గొప్ప లబ్ధప్రతిష్ఠ భార్య శ్రీమతి యశోదాదేవిపై దౌర్జన్యం జరిపారన్న ఆరోపణపై ఆనకి రామయ్యను, మరొక అరుగురిని త్రికాకుళం పోలీసులు అరెస్టు చేశారని ఇక్కడకు అందిన వార్త ద్వారా తెలుస్తున్నది.

అనుమానితు లందరను జామీను మీద విడుదల చేశారు.

సభలు—సమావేశాలు

శ్యామశాస్త్రి వర్ధంతి

తిరుపతి, ఫిబ్రవరి 18—ఇక్కడి దక్షిణ మాడ వీధి శ్రీ గురుగుహ సంగీత పాఠశాల అధ్వర్యాన 19వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు శ్రీ శ్యామశాస్త్రి వర్ధంతి జరుగుతుందని శ్రీ ఎ. మునిదాసు తెలియచేశారు.

నటునికి సన్మానం

ఐందరు, ఫిబ్రవరి 18—స్థానిక పురమందిరంలో శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు అధ్యక్షతన 19వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ప్రముఖ నటులు శ్రీ నిహెచ్. ఎల్. పి. వి. రంగారావుకు సన్మానం జరుగుతుంది.

లఘుపరిక్రమల సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 18— ఈ నెల 19వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు ఆంధ్రప్రదేశ్ లఘుపరిక్రమల సంఘం అధ్వర్యాన స్థానిక దుర్గాభవన్‌లో కేంద్ర మంత్రి డాక్టరు కె ఎల్. రావు అధ్యక్షతన సభ జరుగుతుంది. ఎన్. ఎస్. ఐ. సి. (మద్రాసు) రీజినల్ మేనేజరు శ్రీ ఎస్.ఎస్. నేత్ర ప్రసంగిస్తారు.

హైదరాబాద్‌లోని ఒక పోలింగుస్టేషన్‌లో మహిళలు వోటు చేస్తున్న దృశ్యం



లంచం తీసుకొన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

పెర్సనల్ బాండు మీద విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ హరికిషన్‌ను లంచం పుచ్చుకొన్నాడన్న ఆరోపణపై పోలీసులు నిన్న అరెస్టు చేశారు. మోటార్ వెహికిల్స్ వర్క్‌షాపును నడపడానికి లైసెన్సును తెచ్చిపెట్టేందుకు 35 రూపాయల లంచంను జగన్నాథం అనే వ్యక్తినుంచి ఈ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పుచ్చుకొన్నాడట.

లంచగొండితనం నిరోధక చట్టం కింద అరెస్టయిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను పెర్సనల్ బాండు ఇచ్చిన తర్వాత విడుదల చేశారు.

రాజకీయ బాధితులకు భూములు

కేటాయింపు: గడువు మార్చి 31 వ తేదీ వరకు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు నిమిత్తం పెట్టుకునే దరఖాస్తుల గడువును మార్చి 31 వ తేదీ వరకు పొడిగించినట్టు నిన్న ఇక్కడ జారీ అయిన ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

ధరవరలు

విజయవాడ, ఫిబ్రవరి 18—

ధాన్యం	
అక్కుళ్ళు	31.18
నెంబర్లు	37.18
బియ్యం	
అక్కుళ్ళు	65.32
నెంబర్లు	78.02
అపరాలు	
కందులు	90.00
మినుములు	142.00
పెసలు	110.00
శనగలు	145.00
వేరుశనకాయ	152.17
వేరుశనగపప్పు	218.75
వేరుశనగనూనె	459.40
బులియన్ మార్కెట్	
వెండి 1 కిలోగ్రామ్	355.00
„ 10 గ్రాములు	3.65
మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)	
మద్రాసు, ఫిబ్రవరి 18—	
వేరుశనగ నూనె	470.0
వేరుశనగ పిండి	50.00
వేరుశనగ పప్పు	180.00
ఆముదం నూనె	370.00
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో కొత్తవి	410.00
పాతవి	430.00
పాలకొల్లులో కొత్తవి	370.00
పాతవి	390.00
అమలాపురంలో కొత్తవి	350.00
పాతవి	390.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18— శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ : నెం. 43939).

[ధరలు 100 కె. జి. లకు]

సమపు	132.00	138.00
కందులు	108.00	110.00
ఎర్ర కందులు	90.00	93.00
పెసలు	120.00	125.00
మినుములు	145.00	150.00
శనగలు	145.00	148.00
నల్ల ఉలవలు	61.00	63.00
తెల్లం	92.00	96.00
తైదులు	55.00	56.00
మిర్చి	340.00	390.00
చింతపండు	135.00	280.00
ఉల్లిగడ్డలు	42.00	43.00
కుసుమలు	116.00	119.00
నువ్వులు [తెల్లవి]	200.00	250.00
వ్రత్తిగింజలు	78.00	80.00
పెద్ద కందిపప్పు	132.00	136.00
చిన్న కందిపప్పు	116.00	118.00
నిరిశనగపప్పు	114.00	115.00
ధనియాలు	190.00	210.00
ఇలాతికాయ	80.00	130.00
ఇలాతి పలుకులు [పెద్దవి]	248.00	250.00
ఇలాతి పలుకులు [చిన్నవి]	180.00	190.00
అముదాలు	145.00	153.00
మినపపప్పు	190.00	—
పెసరపప్పు	162.00	165.00
మంచినూనె	47.00	—

విద్యారంగంలో "నూతనత్వం" సదస్సు

హైదరాబాద్‌లో 23వ తేదీ నుంచి 28 వరకు నిర్వహణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాలేజిలో 23వ తేదీనుంచి 28 వరకు "విద్యారంగంలో నూతనత్వం" సదస్సు జరుగుతుంది.

అఖిలభారత స్థాయిన జరుగుతున్న ఈ సదస్సు ఆరు రోజులపాటు జరుగుతుంది. ఢిల్లీలోని విద్యావిషయిక పరిశోధన, శిక్షణ జాతీయ మండలి ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వి. లీర్థ ఈ సదస్సుకు డైరెక్టర్.

ఎనిమిది భారతీయ విశ్వవిద్యాలయాలలో "విద్యారంగంలో నూతనత్వం" అన్న అంశంపై కృషి చేస్తున్న ప్రొఫెసర్‌లు, రిసెర్చి స్కాలర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు.

పశ్చిమ జర్మనీ నుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గం, అమెరికా నుంచి వచ్చిన అయిదు ప్రతినిధి వర్గాలు కూడా ఈ సదస్సులో పాల్గొంటాయి.

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్పులు

["ఆంధ్రజ్యోతి" ప్రతినిధి]

హైదరాబాద్, ఫిబ్రవరి 18 —శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంతంలోని నెల్లూరు జిల్లా అత్మకూరు నుంచి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణుడయిన శ్రీ ఎల్లపరెడ్డి సుబ్బారెడ్డికి, మహబూబ్‌నగర్ జిల్లాలోని బాడపల్లి నుంచి హెచ్. ఎస్. సి. పరీక్షలో కృతార్థుడయిన శ్రీ జె. లింగయ్యకు హైదరాబాద్‌లోని వి. వి. ఎక్సెల్సియర్ హైస్కూల్ విద్యార్థి శ్రీ ఎం. ప్రతాపరెడ్డికి, హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ హైస్కూల్ విద్యార్థి శ్రీ అబ్దుల్ మజీద్‌కు, హైదరాబాద్‌లోని నారాయణగూడా గర్ల్స్ హైస్కూల్‌నుంచి హైయర్ సెకండరీ, మల్టీపర్పస్ పరీక్షలో కృతార్థురాలైన కుమారి ఎం. సరస్వతికి జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్పులు ఇవ్వబడినవి.

పై విద్యార్థులకు 1966-67 సంవత్సరానికి ఈ జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్పులు ఇవ్వబడినవి.

ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీర్ల నియామాన్నిబట్టి పని చేసే వద్దకికి స్వస్తిచెప్పినట్టు బొంబాయి వార్త.

హైదరాబాద్‌లోని ఒక పోలింగు కేంద్రంలో వోటు చేయడానికి "క్యూ" లో నిలబడిన వోటర్లు

విద్యుత్ పనివారల సమ్మె

బోర్డు కార్యదర్శికి యూనియన్ కార్యదర్శి సమాధానం

విజయవాడ, ఫిబ్రవరి 18— ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు కార్యదర్శి ఈ నెల 15 వ తేదీన పత్రికాముఖంగా తెలియచేసిన విషయాలపై ఆంధ్రా ప్రొవిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ హబీబుల్లా ఈ విధంగా తెలియచేస్తున్నారు.

కడచిన 17 రోజుల నుంచి ఆంధ్రప్రాంతంలో 15 వేలమంది పనివారు ప్రశాంతంగా, శాంతియుతంగా సమ్మె కొనసాగిస్తున్నా డిపార్టుమెంటు ఆ విషయం విస్మరించడం జరిగిందని అన్నారు.

యూనియన్‌కు తెలిసినంతవరకు రోజుకు ఒకలక్ష ఏభై వేల రూపాయలు, సమ్మె కొనసాగించడం వల్ల నష్టపడుతుంది. ఇంతవరకు 2500 కి.మ రూపాయల నష్టం వచ్చిందని తెలియచేశారు.

ఈ యూనియన్ ముఖ్య సిద్ధాంతాలను డిపార్టుమెంటు అంగీకరించినా. ఆచరణలోకి ఎందుకు తీసుకురావడం లేదనే విషయం గమనించాలని ఆయన అన్నారు.

డిపార్టుమెంటు కొనసాగించే తప్పులను యూనియన్ మీదకు నెట్టడం సబబుకాదని అన్నారు.

ఒక ఎలక్ట్రిషియన్ విజయవాడలో విద్యుత్ ప్రసారానికి అంతరాయం కలిగిస్తున్న సమయంలో ఉద్యోగులు పట్టుకొనడం జరిగిందని చెప్పడం, నిజంకాదని అటువంటి ప్రకటనలవల్ల ప్రశాంతంగా జరుగుతున్న సమ్మెకు విఘాతం కలుగవచ్చని, అప్పుడు పదకొండు జిల్లాలలోని విద్యుచ్ఛక్తి వినియోగదార్లకు విద్యుచ్ఛక్తి బోర్డే సమాధానం చెప్పుకోవలసివుంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలియచేశారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18— విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల సమ్మె ఇక్కడ ఇంకా కొనసాగుతున్నది.

ప్రత్తిపాడుకు ఉపసర్పంచ్ ఎన్నిక

పెద్దాపురం, ఫిబ్రవరి 18 —కాకినాడ సమితికి చెందిన ప్రత్తిపాడులో సర్పంచ్ శ్రీ ఎస్. ఆర్. వి. వి. ఎస్. రామకృష్ణరాజు అధ్యక్షతన ఇటీవల జరిగిన పంచాయతీ ప్రత్యేక సమావేశంలో శ్రీ కొమ్ముల వెంకట జనార్దనరావును ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పలువురు సభ్యులు ప్రముఖులు అయనను అభినందించారు.

ఆకాశవాణి

సోమవారం, ఫిబ్రవరి 20

357.1 మీ (840 కిలోసై)

విజయవాడ

357. మీ 740 కిలోసై

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, 6-10 భక్తిరంజని, 6-45 సూక్తిముక్తావళి, 6-50 బజారు ధరలు, 6-55 గాంధీజీ ఆత్మకథ: పఠనం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ వలె, 7-30 హైదరాబాద్ వలె, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ, 1-50 తెలుగులో వార్తలు, సా॥5-3లస్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పద్యపఠనం, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వాద్యబృందం, 6-25 ఆత్మకథ. 6-30 పంటసీవలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ వలె, 7-45 చిత్ర తరంగిణి-ఫిల్మ్‌సంగీతం, 8-20 విరామ సంగీతం, 10-35 జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-05 వందేమాతరం, మంగళధ్వని, 6-10 భక్తిరంజని, 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 తెలుగులోవార్తలు, 7-15 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, 7-45 శాస్త్రీయ సంగీతం, 8-35 గురురావ్ పాండే, మ॥ 11045 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-40 చిత్రపఠనే, 1-50 తెలుగులో వార్తలు, 2-00 లలిత సంగీత్, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం. 5-50 పద్యపఠనం, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-25 ఆత్మకథ, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తెలుగులో వార్తలు, 10-40 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (33-55 కిలోసై)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 8-30 కె. పద్మ, మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1.00 కె. పద్మ, 2-10 గానసుధ 2-20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 5-30 హైదరాబాద్ వలె, 7-00 తెలుగులోవార్తలు, 7-15 హైదరాబాద్ వలె, 9-20 విరామ సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-40 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం, 6-40 బజారు ధరలు, 6-45 సంగీతామృతల, 9-05 చిత్రగానం, 9-45 సంగీత మంజరి, 10-30 మధుర గీతం. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 1-30 వాద్యగోష్ఠి, 1-45 చిత్రగానం, సా॥ 6-00 విరామ సంగీతం, 6-20 చిత్రగానం. 7-30 వ్యవసాయదారులకు, 8-00 ప్రశంసలు కోరిన పాటలు. 6-30 నాటక సప్తాహం, 10-30 చిత్రగానం, 12-00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6040 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, మ॥ 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 7-00 తెలుగులోవార్తలు, 7-15 చిత్రగానం, 8-45 వాద్య సంగీతం, 9-20 విరామ సంగీతం. 10-35 వాతావరణ సూచన: జన గణ మన, ప్రసార సమాప్తి.

ఏజెన్సీ ప్రాంతాలలో పోలింగ్

నాలుగు నియోజక వర్గాలలో ప్రశాంతంగా సమాప్తి

భద్రాచలం, ఫిబ్రవరి 18— పాల్వంచ, వేంసూరు, మధిర, పాలేరు నియోజకవర్గాలలో 15 వ తేదీన పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, బ్యాలెట్ పెట్టెలు భద్రంగా అందినవని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ తెలియజేశారు.

ఈ కేంద్రాలలో సగటు పోలింగ్ 80 శాతం నుంచి 85 శాతం వరకు వున్నదని చెబుతూ, పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించినందుకు పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు.

మిగతా నియోజక వర్గాలు ఎల్లందు బూరుగంపాడు, భద్రాచలంలలో పోలింగ్ 21 వ తేదీన జరుగుతుందని 20, 22 తేదీలను ఈ నియోజక వర్గాలలో సెలవు దినాలుగా ప్రకటించామని ఆయన చెప్పారు.

ఖమ్మం పార్లమెంట

శ్రీరామనగర్‌లో కమ్యూనిస్టుల అఘాయిత్యం

ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలను కొట్టినట్టు వార్త

హైదరాబాద్. ఫిబ్రవరి 18— శ్రీరామనగర్‌లో ఫిబ్రవరి 15వ తేదీ రాత్రి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు ముగ్గురిపై చేయి చేసుకొని గాయపరచినట్టు ఆరోపింపబడింది.

గాయపడిన వారిలో జయసింహ, నరసింహ అనే ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. మూడవ వ్యక్తిని చికిత్స చేసిన పిదప డిశ్చార్జి చేశారు.

ఖమ్మంబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. అంజయ్య 15వ తేదీన ఓటింగ్ ముగిసిన పిదప ఈ దాడి జరిగినట్టు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయబడింది.

సత్యశ్రీ సారస్వతనిలయం
లక్ష్మీర్యుపేట భీమవరం పగోజిలా.
నిత్యరోగిడడియోలీ సాంస్కృతబంధుత్ పైత్రాబాద్.
సర్వోత్కృష్ట విశారదు(Graduate) సాహిత్యసమ్మేళనం నిర్వహించు
పరీక్షలకు ప్రామాణికంగా శిక్షణయివ్వబడును
ప్రతి తెలుగుపండిట్ పరీక్షలకు పరీక్షకేంద్రయోగ్యతగలదు

Lex
మోహన్ స్టోర్ కంపెనీ (రిజిస్టర్డు)
గాంధీనగర్ విజయవాడ-3

గోపరాజు ప్రసాద్ మెమోరియల్ క్రికెట్

క్వార్టర్ ఫైనల్స్‌కు గుడివాడ క్రికెట్ క్లబ్ చేరిక

గుంటూరు, ఫిబ్రవరి 18— ఇక్కడ జరుగుతున్న గోపరాజు ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గుడివాడ క్రికెట్ క్లబ్ నిన్న మామిళ్ళగూడెం క్రికెట్ క్లబ్‌ను తొమ్మిది వికెట్లతో ఓడించి టోర్నమెంటు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

మామిళ్ళగూడెం క్లబ్ మొదట బ్యాటింగ్ ప్రారంభించి, 28 పరుగులకే ఎనిమిది వికెట్లను కోల్పోయింది. కాని రాయ్ 20 పరుగులు, శేషగిరిరావు 36 పరుగులు చేయడంతో మామిళ్ళగూడెం క్లబ్ 87 పరుగులకు ఆలౌట్ అయింది.

గుడివాడ క్లబ్‌కు చెందిన నాగరాజన్ అత్యుత్తమంగా బౌలింగ్ చేశాడు. నాగరాజన్ అయిదు వికెట్లకు 29 పరుగులు, ఎమ్. జె. రాజ్ నాలుగు వికెట్లకు 20 పరుగులు చేశారు.

విజయానికి కావలసిన పరుగులను గుడివాడ క్రికెట్ క్లబ్ 80 నిమిషాల కాలంలోనే స్కోరు చేసింది. నాగరాజన్ 55 నిమిషాలలో 50 పరుగులు చేశారు. వాటిలో ఎనిమిది బౌండరీలు.

స్కోరు వివరం: మామిళ్ళగూడెం క్రికెట్ క్లబ్: 30.3 ఓవర్లలో 87 పరుగులు (శేషగిరిరావు 26, ఎస్. ఎం. రాయ్ 20, నాగరాజన్ అయిదు వికెట్లకు 29, ఎం. జె. రాజ్ నాలుగు వికెట్లకు 20.)

గుడివాడ క్రికెట్ క్లబ్: 21.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 89 పరుగులు (నాగరాజన్ 50 నాటౌట్)

విజయవాడ క్లబ్ గెలుపు

మొన్న జరిగిన రెండవరౌండు మ్యాచ్‌లో విజయవాడ నెస్సెస్ క్రికెట్ క్లబ్ అయిదు వికెట్లతో గుంటూరు కోర్ట్స్ జట్టుపై ఎజయాన్ని సాధించింది.

స్కోరు వివరం: — గుంటూరు కోర్ట్స్ 131 (రాజశేఖర్ 49, బాబూరావు అయిదు వికెట్లకు 20, సుబ్బారావు మూడు వికెట్లకు 24)

నెస్సెస్ క్రికెట్ క్లబ్: అయిదు వికెట్లకు 135 (కాశి 49 నాటౌట్, శివస్వామి 29 నాటౌట్, పి. ఎం బాబూరావు 23. మోహన్ ప్రసాద్ రెండు వికెట్లకు 37,

శ్రీరాజాధిరాజం

కౌలాలంపూర్ క్రికెట్:

మలేసియా జట్టుపై ఇండియా ఘనవిజయం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 18—

ఇక్కడ సెలాంగర్ క్లబ్ గ్రౌండులో నిన్న జరిగిన ఒక రోజు మ్యాచ్‌లో ఇండియా క్రికెట్ క్లబ్ జట్టు, మలేసియన్ క్రికెట్ అసోసియేషన్ జట్టుపై 104 పరుగులతో విజయాన్ని సాధించింది

ఇండియా క్రికెట్ క్లబ్ జట్టు మలేసియాలో పర్యటించే నిమిత్తం ఇక్కడకు వచ్చింది.

ఇండియా క్రికెట్ క్లబ్ మొదట బ్యాట్ చేసింది. తన మొదటి ఇన్నింగ్స్‌ను లంచ్ విరామ సమయం ముగిసినకొద్ది నిమిషాలకు నాలుగు వికెట్ల నష్టానికి 219 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అశ్వనీ ఛతుర్వేద 74 పరుగులను చేశారు. మాధవ్ అప్టే 33. ఇంద్రజిత్ సింగ్ 43, పాలీ ఉమ్రిగర్ 29 పరుగులను చేశారు.

మలేసియన్ క్రికెట్ అసోసియేషన్ జట్టు 115 పరుగులకే ఆలౌట్ అయింది. (సి. నవరత్నం 39, అల్వి 22).

ఇండియన్ టెస్ట్ క్రికెటర్ వినూ మంకాడ్ కుమారుడు అశోక్ మంకాడ్ అత్యుత్తమంగా బౌల్ చేశారు. అశోక్ మంకాడ్ అయిదు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేయగా, అయిదు ముఖాలనీ మూడు వికెట్లకు 14 యాగేంద్ర చౌదురి వికెట్ నష్టానికి 38 పరుగులు చేశారు.

కొమరవోలులో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 18— విశాఖపట్టణం జిల్లా భీమునిపట్నం సమీపంలో కొమరవోలువద్ద గత మంగళవారం అగ్నిప్రమాదం జరిగి ఒక స్త్రీ కాలిచని పోయింది.

గగన్ మహల్ అసెంబ్లీ నియోజకవర్గం

44.4 శాతం ఓటర్లు మాత్రమే పోలింగులో పాల్గొన్న స్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 18— మధ్యతరగతి ప్రజలు, విద్యావంతులగు ఓటర్లు ఎక్కువగా వున్న గగన్‌మహల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నగరంలోని 11 నియోజకవర్గాలలో కల్లా తక్కువ శాతం (44.4 శాతం) ఓటర్లు ఓటు చేయడం జరిగింది.

కార్మిక వర్గంవారు ఎక్కువగా వున్న ఖైరతాబాదు నియోజకవర్గంలో అధిక శాతం (60 శాతం) ఓటర్లు ఓటు చేశారు.

తక్కిన తొమ్మిది నియోజకవర్గంలో 50 నుంచి 56 శాతం మిన్న ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో ఇందుకు భిన్నంగా వున్నది. ఆ ప్రాంతాలలో బుధవారంనాడు జరిగిన పోలింగులో సరాసరి 60 నుంచి 75 శాతం ఓటర్లు ఓటింగులో పాల్గొన్నారు.

వికలాంగులకు ఉద్యోగాల కల్పన

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ఎనిమిది మంది వికలాంగులకు ఉద్యోగాలను ఇచ్చినట్టు ఇక్కడి ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి ప్రకటించింది.

ఇంతవరకు ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి 412మంది వికలాంగులకు ఉద్యోగాలను ఇచ్చింది.

ఎన్నికల సమయంలో అదనపు వార్తా సౌకర్యాలను కలిగించడంలో ప్రభుత్వానికి వారత ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ చెక్కుచీరుతుల లోద్పడుతున్నట్టు బెంగుళూరు వార్త.

గోవధ నిషేధం ఉద్యమం

కొనసాగగలదని పూరీ శంకరాచార్య ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 18— గోవధను ప్రభుత్వం పూర్తిగా నిషేధించే వరకు దేశంలో గోవధ నిషేధోద్యమం కొనసాగగలదని జగద్గురు పూరీ శంకరాచార్య నిన్న రాత్రి యిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో తెలిపారు.

ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వమైనా, లేక తర్వాత ఏర్పాటయ్యే ప్రభుత్వమైన కోట్లాది ప్రజల అభిమతాన్ని మన్నించి గోవధ నిషేధానికి చర్యలు గైకొనక తప్పదని ఆయన అన్నారు.

ఈ లక్ష్యం నెరవేరేవరకు ఉద్యమం కొనసాగగలదని ఆయన స్పష్టపరిచారు.

శ్రీ శంకరాచార్య గౌరవార్థం శివాజి పార్కులో ఈ సభ ఏర్పాటైనది.

గోవధ నిషేధంపై తమ కోర్కెల సాధనకు తాను, సర్వదళీయ గోరక్ష మహాపరిషత్ సమితి కూడా పూర్తిగా ప్రజాస్వామికమైన చట్టబద్ధమైన విధానాలనే అవలంబించామన్నారు.

అయితే ప్రభుత్వం మరొక పైఖరిని అవలంబించినదని, మతాధికారులు, సాధువులు భజనలతోను, ప్రార్థనలతోను, గడపాలిగాని యిలాటి వ్యవహారాలలో కలుగచేసుకొనరాదని కొందరు నాయకులు ప్రకటనలు కూడా చేశారని శ్రీ శంకరాచార్య అన్నారు.

పీఠాధిపతి పైఖరిని బట్టి ప్రజలకు మతాలను నిర్దేశించడం ప్రభుత్వ గుత్తాధికారంవలె కనిపిస్తున్నదన్నారు.

శ్రీ శంకరాచార్య ఈ సభా స్థలానికి రాగానే సభకు హాజరైన వేలాది ప్రజలు ఆయన పట్ల గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు.

శ్రీ శంకరాచార్య ప్రకటన

తనకు విస్మయం కలిగించినట్టు శ్రీ పాటిల్ వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 18— నవంబరు 7వ తేదీన ఢిల్లీలో జరిగిన సంఘటనలకు తాను, (పాటిల్) శ్రీ అతుల్యఘోష్ బాధ్యులని ఆరోపిస్తూ జగద్గురు పూరీ శంకరాచార్య చేసిన ప్రకటన తనకు దిగ్భ్రమ కలిగించిందని రైల్వేమంత్రి శ్రీపాటిల్ మొన్నఇక్కడ తెలిపారు.

శ్రీ శంకరాచార్యకు రాజకీయాల పట్ల ఇంతగా ఆసక్తి వుందని తాను భావించలేదని పాటిల్ చెబుతూ ప్రభుత్వం పైన, పోలీసులపైన వచ్చినఆరోపణలపై హోంశాఖ సమగ్రంగా దర్యాప్తు జరపగలదన్నారు.

అయితే శ్రీ శంకరాచార్య వంటి ఆధ్యాత్మిక శక్తిగల వ్యక్తి ఇలా రాజకీయ వివాదాలలో తలదూర్చగలరని తానెన్నడూ భావించలేదని, ఈ విషయాన్ని శ్రీ శంకరాచార్య తన రాజకీయ అనుచరులకు విడిచిపెట్టి వుండవలసినదని పాటిల్ అన్నారు.

సుభాస్ చంద్రబోసు వాడిన ఖడ్గం

ఇండియాకు అప్పగింత

టోక్యో, ఫిబ్రవరి 18— నేతాజీ సుభాస్ చంద్రబోసుకు చెందిన ఒక ఖడ్గాన్ని మొన్న ఇక్కడ జరిగిన ఉత్సవంలో జపానీస్ నాయకులు ఇండియాకు అప్పగించారు.

ఈ ఖడ్గాన్ని జపాన్‌లోని ఇండియా రాయబారి శ్రీ బద్రుద్దీన్ త్యాబ్జీ స్వీకరించారు. ఈ ఖడ్గాన్ని అనంతరం జపాన్ ప్రతినిధివర్గంవారు కలకత్తా తీసుకు వెడతారు. అక్కడి నేతాజీ భవన్‌లో ఈఖడ్గాన్ని వుంచుతారు.

(ద్వితీయ ప్రపంచ మహా సంగ్రామ కాలంలో 1944 సంవత్సరంలో కీర్తిలోని ఒక జపానీయుడు ఈ ఖడ్గాన్ని నేతాజీ సుభాస్‌చంద్రబోసుకు బహూకరించారని "క్యోడో" వార్తాసంస్థ పేర్కొంటోంది.)

ఇటీవలనే ఈ ఖడ్గం టోక్యోలో ప్రమాదవశాత్తు బైటపడింది.

ఈ ఖడ్గాన్ని ఇండియాకు అప్పగించే కార్యక్రమాన్ని జపాన్ జాతీయ విదేశాంగ వ్యవహారాలసంస్థ, ఇండో-జపాన్ సంస్థ కలసి ఏర్పాటు చేశాయి.

మహానందిలో షష్ఠచండీ హోమం

కంచికామకోటి పీఠాధిపతి ఆధ్వర్యంలో 20 వ తేదీ నుంచి

మద్రాసు, ఫిబ్రవరి 18— కర్నూలు జిల్లాలోని మహానందిలో ప్రస్తుతం బస చేసివున్న కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య అక్కడి 20 వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు జరుగనున్న షష్ఠచండీ హోమంకు ఆధ్వర్యం వహిస్తారు.

మానవాళి శ్రేయోభివృద్ధ్యర్థం ఈ షష్ఠచండీ హోమం జరుపబడుతున్నది.

మహానంది దేవాలయంలో కొన్ని దేవతా విగ్రహాలను పూర్వోక్త సంప్రదాయాల ప్రకారం ప్రతిష్ఠించిన తర్వాత జగద్గురు శంకరాచార్య 25 వ తేదీన మహానందిలో బయలుదేరి శ్రీశైలం వెళతారు.

కాంగ్రెసు అధికార అభ్యర్థులలో పోటీ చేస్తున్నందుకు మరి ఏడుగురు కాంగ్రెసువాదులను ఆరేళ్ళ వరకు పార్టీనుంచి బహిష్కరించినట్టు పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జాయిల్ సింగ్ ప్రకటించారు.

విజ్ఞానాభివృద్ధికి దోహదకారి ఆయిల్

ముద్రణ విజ్ఞానాభివృద్ధికి, విజ్ఞాన రక్షణకు అతి ముఖ్యమైనది. వేలాది సంవత్సరాల క్రితం తాటిపత్రుల మీద అక్షరాలు రాసి, వాటిని కట్టి కార్డులుగా తీసి, దానిలో నూనెను కలిపి దీపాలు తయారుచేశారు. నేటికాలం ముద్రణకు అత్యవసరమైన సిరా ఉత్పత్తిలో ఆయిల్ అత్యంత ప్రధానమైన భాగం. మీరు యిప్పుడు చదివే ప్రతి వార్తలోను విశేషంగా ఆయిల్ ఇమిడివున్నదనేటం. కాగా వార్తా ప్రచారానికి, విజ్ఞానాభివృద్ధికి ఆయిల్ విశేషమైన దోహదకారి. మన నిత్యజీవితంలో ఆయిల్‌కు అత్యధిక ప్రాధాన్యం వుంది. ఇంధనపు వాడకంతో కలుపుకొని పెట్రోలియం ఉత్పత్తులను రవాణా, పారిశ్రామిక వ్యాపసాయిక రంగాలకు సరఫరా చేయడంద్వారా భారత ఆర్థిక వ్యవస్థలో ఇండియన్ ఆయిల్ ప్రధానపాత్ర వహిస్తున్నది.

—అర్థికోన్నతికై దేశమాయొక్క ట్రస్ట్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

INDIANOIL

మీరు కేరళ సాండల్ వుడ్ సోపునే వాడితే
సౌందర్యమైన ముఖవర్చస్సు మీ సొంతము
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్
సోప్ ఇన్‌స్టిట్యూట్ డివిజన్, కాలికట్-11
(కేరళ ప్రభుత్వ సంస్థ)

ఏవి.ఎమ్ ప్రొడక్షన్స్
లేత మనసులు
చలన చిత్ర ఘట్టముల ఫోటో

సరియైన సమాధానం

న్యాయ నిర్ణేతలచే నిర్ణయించబడిన సరియైన సమాధానం ఈదిగువ ప్రకటించుటకు చాల సంతోషించుచున్నాము ...

1 4 ప్రొటెస్టు బజారా నగర్ లక్షిమ్పు
2 8 పిల్లి మరావెసు
3 9 లక్షిమ్పులు తుది బుల్లో తలదూరుట
4 6 లక్షిమ్పులు పెద్దవాళ్ళ పరుగు మూడు ప్రయత్నాలు
5 1 కాపు రూములో లక్షిమ్పు
6 7 లక్షిమ్పులు బెలూన్ మీదుగా
7 2 లక్షిమ్పులు ఇంజిన్!
8 5 లక్షిమ్పులు మూడోపు
9 10 అమరి ఆయిలూ లక్షిమ్పు!
10 3 లక్షిమ్పు బస్టాండులో బాణాలు!

పూర్తిగ సరియైన సమాధానం ఎవరూ పంపనందువల్ల "లేతమనసులు" నిర్మాతలు ఏ.వి.ఎమ్. ప్రొడక్షన్స్‌వారు ఈ క్రింది విధముగ బహుమతులు ఇచ్చుటకు నిర్ణయించినారు

మొదటి బహుమతి రు. 5000
2 తప్పులతో పాటిన సమాధానం పంపిన ఈ దిగువ వ్యక్తికి ఇవ్వబడును.
మండపాక చిన్నసూరప్ప,
C/o ఎమ్. జి. హెచ్. రామప్పంతులు,
ఆర్కే నగర్ ఇంక్లేవ్, కాకినాడ—3.

రెండవ బహుమతి రు. 3000
3 తప్పులతో పాటిన సమాధానం పంపిన ఈ దిగువ ఇద్దరు వ్యక్తులకు సమముగ పంచి ఇవ్వబడును.
1 ఎమ్ డి. జియావుద్దీన్
S/o అబ్దుల్ కరీమ్,
318, మంచాల వీధి, తిరుపతి
2 పేర్ల సుబ్బారావు,
C/o మున్సిపల్ కార్యాలయం,
కాకినాడ.

మూడవ బహుమతి రు. 2000
4 తప్పులతో పాటిన సమాధానం పంపిన ఈ దిగువ నలుగురు వ్యక్తులకు సమముగ పంచి ఇవ్వబడును.
1 సి స్వామి, యు సి సి
జిల్లా సరిపత్ ఆఫీసు,
హైదరాబాదు. (ఏ. పి.)
2. సి హెచ్ కాశీవిశ్వేశ్వరరావు
S/o సి హెచ్ జగన్నాథం,
కొత్తపల్లి, (పమూ) గోకవరం,
రాజమండ్రి తాలూకా.
3 ఎల్ బి తెయ్యి నాయుడు,
S/o ఎల్. పాపనాయుడు,
వెలుమవాలెం, కాకినాడ.
4 ఎస్ వి హరినాథ్ ప్రసాద్
10, అడుగాపల మొదటి వీధి,
నోము నుదిలియాపు కాలని,
మద్రాసు—28.
5. కె సుందరరాజు,
S/o నాగేశ్వరరావు,
3W/95, నవాబ్ పేట, నెల్లూరు-2
6 మాచవరం గోవిందరావు,
నెం. 4-16-1- [illegible] వీధి,
కాకినాడ.
7. కె ఎమ్. ఎల్. నరసింహమూర్తి. (బి ఏ రిటై)
తెలుగు ట్యూటర్,
జనవరి ఫారం, రాజమండ్రి.
8 ఏ. టి కాశీనాథ్,
నెం. 5-2-14 [illegible]
[illegible]
9 జె శంకరయ్య,
లా పిలార్డ్ & కాంపెనీ,
[illegible]
[illegible]-2.

ఈ బహుమతుల పైకము అయా వ్యక్తులకు, హైదరాబాద్ దీపక్ మహల్ థియేటర్‌లో జరుగు "లేత మనసులు" రజతోత్సవ సందర్భంగా ఇవ్వబడును.
ఏవి.ఎమ్. ప్రొడక్షన్స్
మద్రాసు—26
15-2-67
G. RAO
AVM PRODUCTIONS
నవయుగ

Printed and published by [illegible] Andhra Printers Ltd. Vijayawada-2 Editor: NarlaVenkateswaraRao